పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 20 సోమవారం 20-4-2026 పేజీలు 12 వెల 5/-

## జీవన్ రెడ్డి పార్టీ మారడంతోనే
# సమస్య తీరిపోలేదు..

- అసలైన సవాళ్లు ముందు ముందు ఉన్నాయి..
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆయన ప్రభావం చూపించాలి..
- లేకపోతే బిఆర్ఎస్ పై ఆయన పై ప్రతికూల ప్రభావం..!
- రాబోయే జెడ్ పి టి సి , ఎంపీటీసీ ఎన్నికలు ట్రైలర్ మాత్రమే..
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సూర్యుని వేడిని మించిన రాజకీయ వేడి..
- రేవంత్ గురించి పూర్తిగా తెలిసిన జీవన్...
- ఆయన పార్టీ మారడం వలన ఏ పార్టీకి లాభం..? ఎవరికి నష్టం..
- జీవన్ దెబ్బకు బెదిరిన రేవంత్...
- అందుకే మేడిగడ్డ బ్యారేజ్ పరిశీలన..?
- మీడియా టుడే ప్రత్యేక కథనం...



**జగిత్యాల: ఏప్రిల్ 19 (మీడియాటుడే)**
గత నెలలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో జగిత్యాల రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. ఆయన పార్టీలో ఉన్నంతవరకు ఆయన వర్గీయులను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నాలు చేసిన ఎమ్మెల్యే..ఆయన పార్టీ మారడంతో నామినేట్ లో పదవుల పంపకంలో పూర్తిగా తన వారికే కట్టబెట్టే ఆలోచన చేశారు. ఒకసారి గా జీవన్ మాజీ అనుచరులు ప్రస్తుత సీనియర్ నాయకులు ఈ విషయంపై అసంతృప్తితో రగిలిపోయి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద తమ మొర వినిపించారు. వారికి దాదాపు మూడున్నర గంటల సమయం కేటాయించిన ముఖ్యమంత్రి ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్ని విషయాలలో తాను అండగా ఉంటానని మాట ఇచ్చారు.

**ఇప్పటికప్పుడు అసంతృప్తి చల్లారినట్టుగా కనబడుతున్న..**
ఈనెల 20వ తేదీన జీవన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీలో చేరనున్న నేపథ్యంలో ముఖ్యమంత్రిని కలిసిన వారిలో దాదాపు 50 శాతం మంది జీవన్ వెంట కండువా మార్చుకునే ఆలోచనలో ఉన్నట్లు వినికిడి...
జీవన్ రెడ్డి వెంట ఉన్నంతకాలం తమకు ఎలాంటి ఇబ్బంది ఉండదని గౌరవంగా ఏ పార్టీలోనైనా నెగ్గుకొచ్చే సత్తా ఆయనకు ఉందని ఆయన మాజీ అనుచరులు తమ అంతరింగుకుల వద్ద చర్చించుకుంటున్నట్లు సమాచారం..

**ఇన్ని రోజులుగా జీవన్ రెడ్డి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఎదగనీయలేదు అని ఒక అపవాదు ఉంది ...**
కానీ ఈనెల 14వ తేదీన సీఎంను కలిసేందుకు వెళ్లిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్ మాట్లాడుతూ ఇన్ని రోజులు జీవన్ రెడ్డి అనుచరులుగా .. గౌరవంగా గుర్తించారు.. కానీ ప్రస్తుతం నామినేటెడ్ పదవుల విషయంలో మాకు అన్యాయం జరుగుతుంది.. అని వాపపోవడం చూస్తుంటే ఆయన ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో చెప్పకనే చెప్తుంది... పార్టీ మీద ఉన్న అభిమానంతో తాము పార్టీ మారలేదని అంతేకానీ జీవన్ రెడ్డి అంటే ఇప్పటికీ తమకు గౌరవమే అని కొంతమంది తమ అంతరంగికుల వద్ద చర్చించుకుంటున్నారు.. కొంతమంది మాత్రం జీవన్ రెడ్డి ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని ఎదగనీయలేదని ఆయన వాళ్ళని పార్టీకి ఈ పరిస్థితి దాపురించిందని భావిస్తున్నారు.. జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం వల్ల కాంగ్రెస్ పార్టీకి జగిత్యాల జిల్లాలో కాకుండా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దాని ప్రభావం ఉంటుంది...

**గతంలో ఉత్తర తెలంగాణ ప్రాంతం టిఆర్ఎస్ పార్టీ కి పెట్టని కోటలు...**
అలాంటి కోటలకు ముఖ్యంగా జగిత్యాల జిల్లాలో జీవన్ ప్రభావం వల్లనే బీటలు వారాయి.. ధర్మపురి, చొప్పదండి, వేములవాడ (మేడిపల్లి, కథలాపూర్ మండలాలు) నియోజకవర్గాలలో ఆయన ప్రభావం గణనీయంగా ఉండడం వల్లనే అక్కడ బిఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోయారు. కోరుట్ల నియోజకవర్గం లోకూడా ఆయన అభిమానులకు కొదువ లేదు... ఇక జగిత్యాల గురించి చెప్పాల్సిన పని లేదు... ఆయన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పోన్నం ప్రభాకర్ తో ఆయనకున్న రాజకీయ వైరం నేపథ్యంలోహుస్నాబాద్ నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది... ఇక మానకొండూరు, రామగుండం, పెద్ద పెల్లి స్థానాలలో ఆయన బిఆర్ఎస్ పార్టీ కున్న బలానికి ఆయన రాక ఎంతో కొంత ఉపయోగపడుతుంది..అది అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయిలో ఉంటుంది... హుజరాబాద్ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉన్నా కూడా ఆయనను అధికార పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుంది.. ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి అండతో కౌశిక్ రెడ్డికి కొంత ఉపశమనం లభించవచ్చు..ఎందుకంటే ప్రజాక్షేత్రంలో జీవన్ రెడ్డి పోరాటపటిమ ఏ స్థాయిలో ఉంటుందో అందరికీ తెలుసు...

**ఇక మిగిలింది సిరిసిల్ల,కరీంనగర్ మంథని నియోజకవర్గాలు.**
సిరిసిల్ల, కరీంనగర్లో ఆయన చరిష్మా అవసరం లేదు..కానీ మంథనిలో మాత్రం శ్రీధర్ బాబును ఓడించాలంటే ఖచ్చితంగా జీవన్ రెడ్డి చెమటోడ్చాల్సి ఉంటుంది... పుట్ట మధు అక్కడ బిఆర్ఎస్ అభ్యర్థి..ఆయన కన్నా శ్రీధర్ బాబు కు మంచి పేరు ఉంది..ఈ నేపథ్యంలో కొన్ని నియోజకవర్గాలలో జీవన్ రెడ్డి తన సత్తా ఖచ్చితంగా చూపించాల్సి ఉంటుంది..ఒకవేళ ఆ నియోజకవర్గాలలో బిఆర్ఎస్ గెలిస్తే ఆయన ఇమేజ్ పెరుగుతుందో, లేదో తెలియదు కానీ ఓడితే మాత్రం కెసిఆర్ దగ్గర ఆయన తక్కువ అయ్యే అవకాశం లేకపోలేదు..

**జీవన్ రెడ్డి పార్టీ మారడంతోనే ఆయన సమస్యలు తీరిపోవు...**
ఇప్పుడు ఆయనకు అసలైన సవాళ్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎదురవుతాయి. ఇదిలా ఉండగా జీవన్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం వలన కాంగ్రెస్ పార్టీకి జరగబోయే నష్టాన్ని ముందుగా ఊహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా తన పర్యటనలు చేయాలని నిర్ణయించుకున్నారు.. కెసిఆర్ కాళేశ్వరం కుంగిన పిల్లర్ల ను చూస్తానని అనుకుంటున్న నేపథ్యంలో ఇంకా ఆయన పర్యటన ఖరారు కాకముందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించనున్నారు.. ఎన్ డి ఆర్ ఎస్ రిపోర్టు లో కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిన పిల్లర్లను మరమ్మత్తులు చేయడమా లేక ఏ విధంగా దాన్ని వినియోగించాలి అని పరిశీలించనున్నారు.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగిత్యాల పర్యటన, కాళేశ్వరం పర్యటిస్తానని అనడంతో ముఖ్యమంత్రి అప్రమత్తమై కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడం. ఒకసారి గా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాలు ఎండాకాలంలో సూర్యుని వేడిని మించి వేడెక్కాయి అని చెప్పుకోవచ్చు..

**ఏది ఏమైనా జీవన్ రెడ్డి పార్టీ మారడం వలన ఏ పార్టీకి లాభం..?**
ఏ పార్టీకి నష్టం అనేది త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు జీవన్ రెడ్డి చరిష్మాకు ట్రైలర్గా రుజువయ్యే అవకాశం ఉంది..

---

## అజారుద్దీన్, కోదండరాం పేర్లను
# ఆమోదించండి
## గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ఓకే చేయండి

- గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరిన సీఎం రేవంత్‌రెడ్డి
- డ్రగ్స్ తీసుకోబోమంటూ విద్యార్థుల నుంచి
- ప్రమాణ పత్రం తీసుకోవాలని గవర్నర్ సూచన
- తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామన్న రేవంత్



**హైదరాబాద్, ఏప్రిల్ 19**
గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను ఆమోదించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గతంలో అప్పటి గవర్నర్ వద్దకు ఈ ఫైల్ రాగా న్యాయనిపుణుల అభిప్రాయం సైతం తీసుకున్నారని, నియామకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం. మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డితో కలిసి ఆదివారం లోక్‌భవన్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. గవర్నర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీల నియామకంతోపాటు విద్యారంగానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రస్తుతం మంత్రిగా కొనసాగుతున్న అజారుద్దీన్ ఆరు నెలల్లోపు చట్టసభల సభ్యుడు కావాల్సి ఉంది. నెలాఖరుకు ఆ గడువు ముగుస్తున్న నేపథ్యంలో గతంలో జరిగిన పరిణామాలను గవర్నర్‌కు సీఎం వివరించినట్లు తెలిసింది. కాగా, విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణ పత్రం తీసుకోవాలని గవర్నర్ సూచించగా.. తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల నిరోధంపై ప్రచారానికి సంబంధించి జూన్12న ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న అవగాహన కార్యక్రమంపై సీఎంతో గవర్నర్ చర్చించారు. కాగా, గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి శనివారం సీఎస్ రామకృష్ణారావు, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి గవర్నర్‌ను కలిసి.. ఇప్పటిదాకా జరిగిన ప్రాసటసను వివరించినట్లు సమాచారం.

---

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ

**విప్లవోద్యమ స్ఫూర్తి నేలపై గులాబీ బహిరంగ సభ**
**బీఆర్ఎస్‌లో చేరనున్న మాజీమంత్రి జీవన్‌రెడ్డి**
**మినీ స్టేడియంలో ప్రజా ఆశీర్వాద సభ**
**భారీ ఏర్పాట్లు చేసిన పార్టీ శ్రేణులు**



**కరీంనగర్, ఏప్రిల్ 19**
జగిత్యాల గడ్డపై బీఆర్ఎస్ పార్టీ సోమవారం సమరశంఖం పూరించబోతున్నది. కాంగ్రెస్ పాలనపై మరో పోరుకు సిద్ధమవుతున్నది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించేందుకు పార్టీ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే జగిత్యాల గులాబీ మయమైంది. సభకు వచ్చిన వారికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు పార్టీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఈ సభా వేదికగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏమి మాట్లాడుతారన్న ఆసక్తి ప్రజల్లో నెలకొన్నది. గత సంవత్సరం ఏప్రిల్ 27న వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ ప్లీనరీ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న కేసీఆర్.. తదుపరి రాజకీయ పరంగా నిర్వహిస్తున్న సభలో సోమవారం పాల్గొంటున్నారు. దీంతో కేసీఆర్ ఇచ్చే దిశానిర్దేశం కోసం పార్టీ శ్రేణులు వేచి చూస్తున్నాయి. ఆయన చేయబోయే ప్రసంగంపై అన్ని వర్గాల్లో ఉత్కంఠ నెలకొన్నది. ఎన్నో విప్లవాత్మక ఉద్యమాలకు వేదికైన జగిత్యాల గడ్డ నుంచి మరో నినాదం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న తీరు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను సహించలేక సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఇటీవల ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. సోమవారం బీఆర్ఎస్‌లో చేరుతున్నారు.

---

## బూర్జువా పార్టీలను వదిలి
# జాగృతిలో చేరుతున్నారు !

**అన్ని జిల్లాల నుంచి నాయకులు, ఉద్యమకారులు వస్తున్నారు: కవిత**
**కొత్త పార్టీలో చేరిన బోథ్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు**

**హైదరాబాద్, ఏప్రిల్ 19:**
కొందరు నాయకులు బూర్జువా పార్టీలను వదిలేసి, తమ కొత్త పార్టీలో చేరుతున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత చెప్పారు. సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ నాయకులు పలువురు జాగృతిలో చేరారన్నారు. అన్ని జిల్లాల నుంచి పార్టీల నాయకులతోపాటు ఉద్యమకారులు జాగృతిలో చేరుతున్నారని తెలిపారు. జాగృతి నుంచే బీఆర్ఎ?సలో చేరి రెండుసార్లు ఎమ్మెల్యే అయిన బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు.. ప్రారంభానికి ముందే కొత్త పార్టీలో చేరారని అన్నారు. ఆదివారం బాపూరావు తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్‌కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తమ కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి, కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని కవిత పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీలోకి మధ్యలో వచ్చిన వాళ్లు మంత్రులయ్యారని, సీనియర్లకు ప్రాధాన్యం కల్పించలేదని బాపూరావు అన్నారు. 2023లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని కాంగ్రెస్‌లో చేరితే అక్కడ కూడా తనకు తగిన ప్రాధాన్యం దక్కలేదని చెప్పారు. కవిత ఇచ్చిన ధైర్యంతోనే తాను ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి రెండు సార్లు ఎమ్మెల్యే అయ్యానని



తెలిపారు. కవిత.. ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నానని చెప్పారు. కాగా, కేంద్రం చేపట్టిన జనగణనలో ఆదివాసీల కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్‌చేశారు. చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు కవితతో భేటీ అయ్యారు. కేంద్ర విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆదివాసీల భాష 'కోయతూర్'ను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు.

---

## దేశాన్ని ముక్కలు చేయడమే
# కాంగ్రెస్ లక్ష్యం..

**సీఎం రేవంత్ ప్రజలను మోసం చేశారు**
**కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే విమర్శ**

**హైదరాబాద్, ఏప్రిల్ 19**
దేశాన్ని ముక్కలు చేయడం, ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య విద్వేషాలు రగల్చడం కాంగ్రెస్ లక్ష్యమని, అందులో భాగంగానే మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను అడ్డుకుందని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే ఆరోపించారు. కాంగ్రెస్ జాతి వ్యతిరేక చర్యకు పాల్పడిందని, ప్రతీ రాష్ట్రంలో 50శాతం స్థానాలు పెంచుతామని కేంద్రం ప్రకటించినా ఈ బిల్లులను ఎందుకు అడ్డుకున్నారో సమాధానం చెప్పాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఆమె ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు, ఎంపీ డీకే అరుణతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి పిక్‌పాకెట్ అని ఆమె తీవ్ర విమర్శ చేశారు. 'మహిళలకు రూ.2,500సాయం, విద్యార్థినులకు స్కూటీలు, పెళ్లి చేసుకున్న ఆడపిల్లలకు తులం బంగారం, వృద్ధాప్య పింఛన్ల పెంపు, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలులో సీఎం రేవంత్ ప్రజలను మోసం చేయడం సీరియస్ అంశం. హామీలివ్వడం.. అధికారంలోకి రాగానే మోసం చేయడం కాంగ్రెస్ నైజం. రేవంత్ తెలంగాణ పిక్‌పాకెట్.. ఇలాంటి నేతపై ఏం కేసు పెట్టాలి?' అని ప్రశ్నించారు. హామీల అమలులో విఫలమైన రేవంత్..



అధినాయకత్వాన్ని సంతోషపెట్టేందుకే ప్రధాని మోదీపై విమర్శలు చేస్తున్నారన్నారు. మోదీని మారీచుడితో పోలుస్తూ రేవంత్ చేసిన వ్యాఖ్య చూస్తే.. ఆయనకు సంస్కారం లేదనిపిస్తోందన్నారు. కర్ణాటక తరహాలో తెలంగాణలో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నా 80 శాతం బస్సు సర్వీసులను రద్దు చేశారని ఆరోపించారు. 'తెలంగాణ ప్రజల మనోభావాలు కించపరచడం ఎంపీ తేజస్వీ సూర్య ఉద్దేశం కానేకాదు. ఒకవేళ ఆయన వ్యాఖ్యలతో మనసు నొచ్చుకుని ఉంటే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెబుతున్నాన'ని ఆమె పేర్కొన్నారు.

# తెలంగాణలోమాదిగలకు 11% రిజర్వేషన్ ప్రకారం పదవులు కేటాయించాలి

## డా.పిడమర్తి రవి



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్రంలో కులగణన లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి వివరాల ప్రకారం మాదిగ జనాభా అతిపెద్ద జనాభాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది అందులో దాదాపు 37 లక్షల జనాభాని ప్రభుత్వం వివరాలు చెప్పింది అది 10.4% గా ఉంది కానీ తెలంగాణ రాష్ట్రంలో 11% ఉన్నటువంటి మాదిగలకు అన్ని విషయాల్లో అంతే శాతం రిజర్వేషన్ ఇవ్వాలి కానీ కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మాదిగల ఐదు మంది మాత్రమే ఉన్నారు ఎంపీలు ఒక్కరు లేరు ఎమ్మెల్సీ ఒక్కరు లేరు నామినేటర్ పోస్టుల్లో ఒకే ఒక మాదిగ ఉన్నాడు ప్రభుత్వం చెప్పిన లెక్కలకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి అవకాశాలకు పొంతన లేకుండా పోయింది కాబట్టి మాదిగలకు ఇకనుంచి ఇచ్చే ఏ నియమకాలువైన 11% వచ్చినట్టుగా చేయాలని ప్రభుత్వం అదేవిధంగా గతంలో ఉన్నటువంటి నియమాలను నియమకాలు అయిపోతే అందులో కూడా 11 శాతం వచ్చినట్టుగా ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నా రానున్న నామినేటెడ్ పోస్టులలో జిల్లా పరిషత్ ఎన్నికలలో జిల్లా పరిషత్ చైర్మన్గా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం అన్నారు .

**మధిర మా మాదిగల ఆత్మ గౌరవం టిపిసిసి మాజీ కార్యదర్శి వక్కలగడ్డ చంద్ర శేఖర్ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్రంలో జనగణన చేయించి ఆ యొక్క నివేదిక నివేదికను పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజలంద రికీ అందుబాటులో తెచ్చి అందరి జాతకాలను బయటపెట్టిన మాదిగల పెద్దన్న గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాను రాష్ట్రంలోనే మాదిగ జాతి 37 లక్షలకు పైచిలుకు ఖమ్మం జిల్లాలో 2,00,000 పైగా అతిపెద్ద కులం గా ఉన్నది జిల్లాలు రెండు ఎస్సీ సీట్లలో మధిర మాల దాసరి 0.01% సత్తుపల్లి మాల సామాజిక చెందిన వారి ఎమ్మెల్యేగా ఉన్నారు జిల్లాల్లో ఎస్సీలలో మూడింటి రెండువంతులు ఉన్న మాదిగలకు కనీసం ఏదులాపురం మున్సిపల్ చైర్మన్ కూడా దక్కకుండా కుట్రలు చేశారు మధిర అనేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అత్యధిక మాదిగలు 60000 వరకు ఉన్నారు అటువంటి చోట కూడా మాదిగ కనీసం మాల గాని ఎస్సీ ఉపకులానికి చెందిన వారు ఎమ్మెల్యేగా ఉన్నారు దీనిపై గౌరవనీయులు లీడర్ ఆఫ్ లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ ని మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి ని కలిసి వాస్తవాలు తెలియజేస్తాం మధిర నియోజవర్గం మాదిగల ఆత్మగౌరవం మధిర ఈసారి కచ్చితంగా సాధించి తీరుతాము అదేవిధంగా ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు ఎస్సీ సీట్లను కూడా సాధించి మాదిగలకే సీటు సాధించి తీరుతాం జిల్లాలో మాదిగలు ఎప్పుడూ కాంగ్రెస్ పక్ష అనే నిలబడి గెలుపులో కీలకపాత్ర పోషించారు అటువంటి వారికి కనీసం ప్రాతినిధ్యం లేకపోవడం అనేది అత్యంత దురదృష్టకరం కాబట్టి మాదిగలకు జరిగిన ఈ అన్యాయాన్ని వెంటనే భర్తీ చేయాలని ప్రస్తుతం జరుగుతున్న కార్పొరేషన్ చైర్మన్ పదవులు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవుల్లో ఖమ్మం జిల్లా మాదిగలకు కేటాయించి న్యాయం చేయవలసిందిగా అదేవిధంగా అదేవిధంగా ఖమ్మం జిల్లాలో మాదిగల ఓట్లతో గెలిచిన మంత్రులు శాసనసభ్యులు ఖమ్మం జిల్లా మాదిగలు జరిగిన అన్యాయాన్ని గురించి ముఖ్యమంత్రి కి పిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే మాదిగలకు న్యాయం జరిగే విధంగా వారు సిఫార్సు చేయగలరని కోరుతున్నాం. అదేవిధంగా బీసీ కులాలకు చెందిన వారు ఖమ్మం జిల్లాలో 50% పైగా ఉన్నారు వారికి కూడా ఎంతో అన్యాయం జరిగినది కాబట్టి రాబోయే ఎన్నికల్లో వారికి కూడా ఒక ఎమ్మెల్యే సీటు ఖమ్మం లోక్సభ సీట్లు బీసీ వర్గాల కేటాయించి ఆయా వర్గాలకు న్యాయం చేయవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర. కూసుమంచి మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య. కనకం మైసయ్య. కోటమర్తి భాస్కర్. జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తొల రాకేష్. జిల్లా విజయకుమార్. మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు .

# దళిత రత్న అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగకు

# ఆది జాంభవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 19



చిన్నంబావి మండలం బేక్యంగ్రామంలో ఆది జాంభవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యమాల ముద్దుబిడ్డ నిస్వార్ధపరుడు కల్మషం లేని వ్యక్తి దేవని రమేష్కి దళిత రత్న అవార్డు వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆది జాంభవ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోరెల్లి స్వాములు ఆది జాంభవ యూత్ అసోసియేషన్ కోశాధికారి బండారి కురుమూర్తి మరియు ఆది జాంభవ యూత్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శి నాగపురి రాములు దళిత రత్న అవార్డు గ్రహితను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందిఆది జాంభవ యూత్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు నీరడి సహదేవ్ మాదిగ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల నుంచి ఉద్యమంలో ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడుపుకుంటూ వస్తున్న దేవని రమేష్ కి ఉద్యమాభి వందనాలుతెలియజేశారు .విద్యార్థి దశ నుండి అనేక కార్యక్రమంలో పాల్గొని ఎన్నో అవమానాలు ఎన్నో అణిచివేతలు అనుభవించుకుంటూ ఆర్థిక స్వేచ్ఛ లేక ఎన్నో ఇబ్బందులు పడుకుంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన దేవుని రమేష్ మాదిగ కు దళిత రత్న అవార్డుతో తెలంగాణ ప్రభుత్వం సత్కరించడం ఇలాంటి అవార్డు మన జాతి బిడ్డకు రావడం చాలా సంతోషంగా ఉంది అని వ్యక్తం చేశారు.ఆది జాంభవ యూత్ అసోసియేషన్ సభ్యులు బండారు ఉమేష్ చంద్ర మాట్లాడుతూ దళిత జాతి ముద్దుబిడ్డ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దేవని రమేష్ మాదిగ కి దళిత రత్న అవార్డు ఇచ్చినందుకు ఆది జాంభవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా ఒక పాటతో కూడా ఆయన ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దేవని రమేష్ మాదిగ మాట్లాడుతూ సుదీర్ఘంగా దళిత ఉద్యమాలలో పని చేస్తున్న తనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వనపర్తి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేత అవార్డు తీసుకోవడం ఆనందంగా ఉందని ఈ అవార్డు తనలో బాధ్యతను పెంచిందని ఇక మునుముందు ఇలాగే కొనసాగిస్తానని నాతో పాటు ఉద్యమాల్లో పాలుపంచుకున్న వారికి, అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా నాపై అభిమానంతో ఉద్యమ స్ఫూర్తితో సన్మానించిన ఆది జాంభవ యూత్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఆది జాంభవ యూత్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డీఎన్ శ్యాం ప్రసాద్ ఆది జాంభవ యూత్ అసోసియేషన్ సీనియర్ నాయకులు బోరెల్లి నరసింహ బండారి మహేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

**-ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి.**

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి,కార్మికులపై పనిభారాలు పెంచి,ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో ఆర్టీసీని కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలు చేస్తున్నారని వెంటనే ఆర్టీసీ జేఏసీ నాయకులతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్ల ను పరిష్కరించాలని,ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన వక్తగా పాల్గొన్న ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం ఉదయం ఖమ్మం మంచికంటి భవనంలో ఆర్టీసీ కార్మిక సంఘాలు,కేంద్ర,రాష్ట్ర కార్మిక,ప్రజాసంఘాల నాయకులతో గుండు మాధవరావు అధ్యక్షతన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.ప్రధాన వక్తగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ సంక్లిష్ట పరిస్థితుల్లో ఆర్టీసీలో సమ్మె జరుగుతుందని ఆర్టీసీ కార్మికులంతా విశాల ఐక్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం లేబర్ కోడ్ ల అమలు విషయంలో స్పష్టతనీయడం లేదని,2017 వేతన ఎరియర్స్ చెల్లింపుల్లోనూ ,2021 మరియు 2025 వేతన సవరణల విషయంలోనూ ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తూ ఉందని ఆక్షేపించారు.సమ్మె డిమాండ్లను పరిష్కరించి,ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీ రక్షణ,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు అండగా సిఐటియు ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రజల్లో భాగమైన ఆర్టీసీ కార్మికులకు అండగా ఉద్యోగులు, వ్యాపారుల ం,విద్యార్థులు ,ప్రజా సంఘాలు,రాజకీయ పార్టీలు సమ్మెకు మద్దతునీయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ గౌరవాధ్యక్షులు బీవీ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల విజ్ఞప్తులు,వినతి పత్రాలు ఇచ్చిన తర్వాతనే సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా నే సమ్మె లోకి నెట్టి వేయబడ్డామన్నారు.వామపక్ష కార్మిక సంఘమైన సిఐటియు సమ్మెలో ప్రత్యక్ష పోరాటం లోకి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రౌండ్ టేబుల్ సమావేశంలో గుండు మాధవరావు సమావేశపు నోటు ప్రవేశపెడితూ ఆర్టీసీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీస్ ఇచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కనీసం చర్చలు జరపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమ్మె డిమాండ్లు పరిష్కరించాలని,సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు విడనాడాలని,విద్యుత్ బస్సుల విధానంలో మార్పులు చేసి ఆర్టీసీ కార్మికుల ఉద్యోగానికి వస్తున్న ప్రమాదాన్ని నివారించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు.ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు,టియుసిఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య లు ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంఘీభావ సందేశం ప్రకటించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు షేక్ బషీరుద్దీన్,ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్. నవీన్ రెడ్డి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు మెరుగు వెంకటరమణ,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం డిపో కార్యదర్శి బేతంపూడి బుచ్చిబాబు,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారి పగిళ్ళపల్లి నరసింహారావు,ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య డిపో కమిటీ నాయకులు బుగ్గవీటి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కీసరలో అక్రమాల నిర్మాణాల హవా

## అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ ఏప్రిల్ 19**
కీసర సర్కిల్లో అక్రమ నిర్మాణాల సమస్య రోజురోజుకీ తీవ్రరూపం దాలుస్తోంది. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న ఘటనలు విస్తృతంగా జరుగుతున్నప్పటికీ, సంబంధిత అధికార యంత్రాంగం స్పందన మాత్రం ఆశించిన స్థాయిలో లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగితాల మీద కఠిన చర్యలు, నేలమీద మాత్రం నిశ్శబ్దం---ఇదే ప్రస్తుత పరిస్థితి అని స్థానికులు వాపోతున్నారు.ప్రజల ఫిర్యాదులు, మీడియా కథనాలు వస్తున్నా పెద్ద స్థాయిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొన్ని చోట్ల మాత్రమే చిన్నపాటి కూల్చివేతలు చేసి “చర్యలు తీసుకున్నాం” అనే ప్రచారం జరుగుతుండగా, భారీ నిర్మాణాలు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి దశకు చేరుతున్నాయి.

**చట్టం ఒకటేనా... లేక వేరే వేరేలా ?**
చట్టం అందరికీ సమానంగా అమలవ్వాలి అనే సూత్రం ఇక్కడ ప్రశ్నార్థకంగా మారింది. చిన్న నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటున్న అధికారులు, పెద్ద స్థాయిలో జరుగుతున్న అక్రమాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు? అన్నది ప్రధాన ప్రశ్నగా మారింది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని సర్కిల్ వాసుల కోరుకుంటున్నారు

# పద్మశాలి పేద విద్యార్థులకు చేయూత

## బోల్లిబత్తుల దేవదాస్


**మీడియా టుడే (గజ్వేల్ ఏప్రిల్ 19)**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గ్రామంలో పద్మశాలి కుల బాంధవుడు సామల శ్రీదేవి నర్సింలు కుమారుడు ప్రణయ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర మొదటి ర్యాంకు సాధించినశీదుకు పద్మశాలి సేవా సంఘం తరపున సామల ప్రణయ్ నీ అభినందించి శాలువాతో సత్కరించి నగదు పారిదోషికముగా మూడు వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోల్లిబత్తుల దేవదాసు మాట్లాడుతూ గత ఆరు నెలల క్రింద ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పద్మశాలి కులంలో పేద విద్యార్థిని విద్యార్థులకు చేయూత కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు సాముల ప్రణయ్ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించినందుకు పద్మశాలి కులానికే గర్వకారణం అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థిని విద్యార్థులకు మేము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి సలహాలు సూచనలు ఇవ్వడానికి పిల్లలలో సృజనాత్మకత శక్తిని ప్రోత్సహించడానికి కృషి చేస్తామన్నారు.ఉన్నత చదువులు చదవడం వల్ల వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని కొంతమంది కుటుంబ ఆర్థిక స్తోమత లేక చదువులు మధ్యలో ఆపివేసిన వారూ మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసినారు. అలాంటివారికి పద్మశాలి సేవ సంఘం చేదోడు,వాదోడుగా ఉండి వారిని ప్రోత్సహించడానికి భవిష్యత్ ప్రణాళికలు తయారు చేస్తున్నమని, పేద విద్యార్థిని, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలో ఆగిపోతే మమ్ములను సంప్రదించాలని సూచించారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీ గ్రాడ్యుయేషన్ ఉన్నత చదువులలో కష్టపడి చదివిన వారికి పేద నిరుపేద విద్యార్థులకు చేయూత కార్యక్రమం క్రింద పద్మశాలి సేవ సమాజం తరఫున అభినందన సభను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ పద్మశాలి కుల పెద్దలు తుమ్మ శ్రీను, గుండు కృష్ణ, గుండు లక్ష్మణ్, గుజ్జ వెంకటేశం, మంగళపల్లి సత్యనారాయణజిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి గాడి పల్లి బలరాం, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్ ,జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు కోశాధికారి దేవసాని హనుమన్ దాస్ సంయుక్త కార్యదర్శి పాసి కంటి శ్రీనివాస్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్ ప్రధాన కార్యదర్శి నర్సింలు కోశాధికారి గుండు మల్లేశం, రాచకొండ మహేష్, మెరుగు శ్రీనివాస్, వడ్డేపల్లి ప్రసాద్ తుమ్మ హర్షవర్ధన్ పద్మశాలి కులస్తులు,యువజన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకున్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 19**



ఆదివారం రోజు ఇల్లంతకుంట మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో గల శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి దేవస్థానంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పూజలు నిర్వహించడం జరిగింది.అర్చకులు పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు తో పాటు శాలువాతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరదేవరాజు ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పత్తికుంటపల్లె సర్పంచ్ జుట్టు శేఖర్, యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ , మాజీ సర్పంచ్ చింతలపల్లి రవీందర్ రెడ్డి యువ నాయకులు తిప్పరపు వంశీ ,బోడ భూపతి రెడ్డి ,మల్ల రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

మీడియా టుడే
సోమవారం, ఏప్రిల్20, 2026

## మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా కౌశల్ సమీర్ నియామకం నాయకుల అభినందనలు



**వరంగల్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 19,ప్రజా చైతూన్యం**
కె.కె.సి రాష్ట్ర చైర్మన్ గౌరవనీయులైన శ్రీ కౌశల్ సమీర్ గారు మల్కాజిగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్‌గా నియమితులైన సందర్భంగా రాష్ట్ర నాయకులు ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కె.కె.సి రాష్ట్ర నాయకులు టి. రాజశేఖర్ రెడ్డి, మున్న జానీ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ జిలాని తదితరులు చైర్మన్ గారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు.నాయకులు మాట్లాడుతూ, కౌశల్ సమీర్ నాయకత్వ ప్రతిభ, అంకితభావం, సంస్థ పట్ల ఉన్న అచంచల నిబద్ధత కారణంగానే ఈ బాధ్యతకు ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆయన విజన్, కృషి, సమర్థవంతమైన మార్గదర్శకత్వంతో మల్కాజిగిరి అసెంబ్లీలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కొత్త బాధ్యతలో ఆయన విశిష్ట విజయాలు సాధించి, సంస్థకు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రవీంద్ర భారతి హైదరాబాద్ లో 20వ తారీకు నా జరిగే దరువు జాతరను విజయవంతం చేయాలి

### డప్పు కళాకారుడు అమరవరపు సతీష్



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 19 )**
ఈ నెల 20తారికు నా హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరగబోయే దరువు జాతర ను విజయవంతం చేయాలనీ సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డైరెక్టర్ అమరవరపు సతీష్ అన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి మొదలు కొని నాటి నుండి ఎన్నో ప్రజా ఉద్యమాలు చేసిన ఘనత డా,, దరువు ఎల్లన్న, దరువు అంజన్న ఆధ్వర్యంలో దరువు వేదికను స్థాపించి నేటికీ 25సంవత్సరాలు సందర్బంగా వీరులారా వందనం విద్యార్థి అమరులారా వందనం వీడియో పాటను కూడా విడుదల చేయడం జరుగుతుంది కావున ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ దరువు ఎల్లన్న, దరువు అంజన్న కు అందరు మద్దతు నిలవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వీరబాబు, శోభన్, సాయి, నాగమణి, కల్పనా, రాణి,స్వరూప, అనురాధ, సుజాత, భువన, అపర్ణ, గంగ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఏప్రిల్ 19 :**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో మురళీకృష్ణ బెండపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పటాన్ చెరు సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సునీత కృష్ణం రాజు, కృష్ణం రాజు, శ్రీధర్ చారి, నర్రా బిక్షపతి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు ఛలో కాటారం

**భారీ బహిరంగ సభకు కదలి వెళ్దాం**

**యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు వినయ్ కుమార్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 19**
నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,గౌరవ ఐటీ మరియు అసెంబ్లీ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు దుద్ధిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రులతో కలిసి మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ, కాళేశ్వరంలో పర్యటించి అనంతరం. .. కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించనున్న కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి " రెండో విడత " రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తారని కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మానకొండూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్ కోరారు. ఇల్లంతకుంట మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు , యువకులు రండి కదలి రండి, పెద్దసంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు

# రోడ్డు ప్రమాదం దేవుని శాపం" కాదు. ఫ్రెండ్స్ యూత్

### ఫ్రెండ్స్ జ్ఞాపకార్థం వందమంది కైకొండాగూడెం యువకులు మజ్జిగ పంపిణీ.






**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
అతివేగం ప్రమాదకరం. స్పీడ్ గివ్స్ త్రిల్స్ - బట్ హిట్ కిల్స్ యు, అనే నానుడి మరిచిపోయి అతివేగంగా డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు కై కొండా గూడెం యువకులు మందుల రేవంత్, రాగశీ లోకేష్ జ్ఞాపకార్థం వైరా రోడ్డు లోని ప్రభుత్వ హాస్పిటల్ వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కైకొండా గూడెం యువకులు 100 మంది, ఇటీవల రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా "అరైవ్ -అలైవ్" కార్యక్రమంలో భాగంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కొంతమంది యువకులు మాట్లాడుతూ- అరైవ్ -అలైవ్ అంటే ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరు క్షేమంగా ఇంటికి చేరుకోవడం అని భావించాలన్నారు.

వాహనదారులు అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ సీటు బెల్టు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఒకరి ప్రాణం కుటుంబానికి తమకు ఎంతో పెద్ద నష్టాన్ని కలిగించిందన్నారు.ఈ సందర్భంగా అతి వేడిమిలో ప్రయాణించే ప్రయాణికులు వాహనదారులు ప్రజలు మజ్జిగ సేవించి యువకుల కార్యక్రమాన్ని ప్రశంసించారు.

# ఖాళీగా ఉన్నఉద్యోగాల భర్తీ చెయ్యండి

### లేదా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వండి

### ఏఐవైఎఫ్ ఖమ్మంజిల్లా ఆర్గనైజషన్ కార్యదర్శి మద్దోజు శ్రావణ్ కుమార్

నేలకొండపల్లి ఏప్రిల్ 19 మీడియా టుడే
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో ఒకటైన ఉద్యోగాల భర్తీ. నిరుద్యోగ భృతి చెల్లించటం. లో భాగంగా వెంటనే ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని. లేదా నిరుద్యోగ భృతి చెల్లించాలని ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి నిరుద్యోగులకు ఆకాశమే హద్దుగా వాగ్దానాలు చేసి, గద్దెనెక్కిన తర్వాత వాటిని గాలికొదిలేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలోనూ, ప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతిని అందించడంలోనూ పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. హక్కుల సాధన కోసం నిరుద్యోగ యువత అంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రభుత్వాలు ఇప్పటికైనా మొండి వైఖరి వీడాలని హితవు పలికారు. లేనిపక్షంలో యువతను సంఘటితం చేసి ఉధృత పోరాటాలతో ప్రభుత్వాల మెడలు వంచుతామని ఆయన




హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్,నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బాలిన కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పునర్విభజన రాజకీయాలతో కేంద్రం చెలగాటం

### రంగపురంలో జరిగిన సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతున్న షేక్ యాకుబ్

**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 19 )**
గరిడేపల్లి రంగాపురం గ్రామంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమాన్నిదేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ మాట్లాడుతూ. పునర్విభజన రాజకీయాలతో కేంద్రం చెలగాడుతున్నాడుతుందని యాకూబ్ అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని మహిళా బిల్లు ప్రవేశ పెట్టడం అప్రజాస్వామ్యకమని యాకూబ్ అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12000 వేలు ఇస్తానని హామీ ఇచ్చి, రెండున్నర సంవత్సరాలైనా ఎందుకు అమలు చేయటం లేదని ప్రశ్నించారు. సంవత్సరానికి ఐదు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారని చెప్పి,, నిరుద్యోగ భృతి ఇస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చి. హామీలను తుంగలో తొక్కారన్నారు.మొన్న ముఖ్యమంత్రి కేరళ ప్రభుత్వాన్ని విమర్శించటం హేయమైనా చర్య అని అన్నారు. కేరళ రాష్ట్రంలో లీటర్ డీజిల్ పై కేరళ రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు ప్రభుత్వ భరిస్తుంది. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేస్తుందో ఒకటి ఆలోచించాలి. ఇలాంటి చౌకబారు ప్రకటనలు మానుకోకపోతే కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎన్నికల్లో ఓటమి చవి చూడవలసి వస్తుందని, యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిల్లా అర్జున్, నవీన్, మీసాల వెంకటి, వానరాశి అనిల్,రమణ తదితరులు పాల్గొన్నారు.

### చిట్కుల్ క్యాంప్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను, కార్యకర్తలను

# కలిసిన మెదక్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 19 :**
ప్రజలు కార్యకర్తలు వివిధ ప్రాంతాలను చేసిన వారు చిట్కుల్లోని క్యాంప్ కార్యాలయంలో మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజును కలిసి శుభకార్యాలకు ఆహ్వానించారు. కలిసిన వారిలో సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట్ మండలం ముభారకస్పూర్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణం కొరకు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. సంగారెడ్డి మండలం తాళ్ళపల్లి గ్రామంలో తేది 26/04/2026 నాడు జరిగే శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన కురుమ గొల్ల యాదవ సంఘం సభ్యులు, మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం పల్పనూర్ గ్రామంలో తేది 27/04/2026 నుండి 29/04/2026 వరకు జరిగే శ్రీ శీతలంబా (పోచమ్మ) దేవతా స్థిరప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానించిన ఉత్సవ నిర్వాహకులు, నర్సాపూర్ నియోజకవర్గం నర్సాపూర్ మండలం గూడెంగడ్డ



గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పెద్దమ్మ దేవాలయ కొరకు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ మహేష్ కుమార్, బాలరాజు, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు, రంగారెడ్డి జిల్లా శాదీ నగర్ నియోజకవర్గం శాదీ నగర్ చౌరస్తాలో త్వరలో జరిగే శ్రీ పండగ సాయన్న విగ్రహ ప్రతి స్థాపనకు ఆహ్వానించిన లింగబోయిన సీతామహాలక్ష్మి, గుంటి కురుమూర్తి, లింగస్వామిగౌడ్, నాగరాజు తదితరులు ఉన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం పాపయ్య పేట్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు మర్యాదపూర్వకంగా కలిశారు. పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ పరిధిలోని నాగార్జున కాలనీలో స్పోర్ట్స్ గ్లోరి క్రికెట్ అకాడమీ ప్రారంభోత్సవానికి నిర్వహకులు ఆహ్వానించారు.

## కొమ్మాల శివారులో జూదంపై పోలీసుల దాడి

### - నలుగురు అరెస్ట్, ఇద్దరు పరారీ

**వరంగల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 19:మీడియా టుడే.**
గీసుకొండ మండలంలోని కొమ్మాల గ్రామ శివారులో జరుగుతున్న పేకాటపై గీసుకొండ పోలీసులు, వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులు పరారయ్యారు.పోలీసులకు అందిన గోప్య సమాచారంతో వ్యవసాయ భూమిలో పేకాట ఆడుతున్న వారిపై సడన్ రైడ్ నిర్వహించగా, అక్కడున్న వారిలో కొందరు పారిపోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ అయిన వారు:కడారి రాజు (40), కొమ్మాల




గ్రామందునికే కొమురయ్య (41), విశ్వనాధపు రంబసికే ప్రభాకర్ (57), కొమ్మాలలకావత్ గణేష్ (24), విశ్వనాధపురంపరారీలో ఉన్న వారు:వాంకుడోత్ రాజు (30), విశ్వనాధపురంపల్లె నరేష్ (32), కొమ్మాలఅరెస్ట్ చేసిన వారి వద్ద నుండి 5 సెల్ ఫోన్లు, 4 మోటార్ సైకిళ్లు, రూ.4,840 నగదు, పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు గీసుకొండ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# యోగ సాధనతో ఆరోగ్యం సురక్షితం

**దీర్ఘకాల వ్యాధులకు సైడ్ ఎఫెక్ట్స్ లేని చికిత్స - యోగాసనాలు పలు అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం**

**ఆరోగ్యాన్ని మెరుగు పరిచే దివ్య ఔషధం జీవామృతం**

**యోగాసనాల నైపుణ్య గురువులు క్యాసాని అనంతయ్య,నారాయణ రాథోడ్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 మీడియా టుడే**

యోగా సాధనలతో ఆరోగ్యం సురక్షితమని యోగా గురువులంటున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని యోగా శిక్షణ కేంద్రంలో కొంతమంది యోగా గురువులు యోగా సాధన చేయిస్తూ ఆరోగ్యానికి రక్షణ కవచంలా యోగాసనాలు పనిచేస్తాయని యోగాసనాల నైపుణ్య గురువులు క్యాసాని అనంతయ్య నారాయణ రాథోడ్ అన్నారు. యాంత్రిక జీవన పోరాటంలో మనిషి తన ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదని వారు తెలిపారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపం ( కోడిగుడ్డు బావికి ఎదురుగా ) లో ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు యోగా సాధన ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు రకాల అనారోగ్య రుగ్మతలకు చక్కని చికిత్స యోగ సాధననే విరుగుడుగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. దీర్ఘకాల వ్యాధులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూట యోగాసనాలు సాధన చేస్తే క్రమక్రమంగా వ్యాధులు నయమవుతాయని చెప్పారు. యోగాసనాలు ప్రారంభించే ముందు సూక్ష్మ వ్యాయామం చేయాల్సి ఉంటుందని అన్నారు. సూక్ష్మ వ్యాయామములో తాడాసన్ వృక్షాసన్ అర్ధ కటి చక్రాసన పాదహస్తాసన త్రికోణాసన సూర్య నమస్కారాలు భుజంగాసన ధనురాసనం ఉత్త అనుపాదాసన భవనముక్తాసన మరకత నౌకాసన వంటి ఆసనాలు చేయాలి. ఈ ఆసనాలు చేయడం వల్ల మనిషికి ఏ విధమైన అనారోగ్యం రాకుండా ఉంటుంది. కావున ఎక్కువ శాతం ఎవరికైనా ఏదైనా ఇబ్బంది ఉన్నట్లయితే ఏ రకమైన ఇబ్బంది ఉన్న వాళ్ళు ఏ ఏ ఆసనాలు ఎక్కువ చేయాలన్న విషయాలను నైపుణ్య యోగ గురువులు వివరిస్తారు. ఆ ఆసనాలు వాళ్ళు చేస్తూ ఉంటారు. ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దివ్య ఔషధంలా జీవాహారం పనిచేస్తుంది. జీవాహారం ( అమృత ఆహారం )కాకర కీర అరటిపండు ద్రాక్ష బెల్లం తర్బూజ కర్బూజ బీట్రూట్ పల్లి మొలకెత్తిన పెసలు చెనిగలు మొక్కజొన్న జామ కొబ్బరి బొప్పాయి ఖర్జూర ముల్లంగి నల్ల కుసుమ విత్తనాలు గుమ్మడి విత్తనాలు కర్బూజ విత్తనాలు దానిమ్మ గింజలు తీసుకుంటే ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. యోగశిక్షణ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యోగశిక్షణార్థులు పాల్గొన్నారు.

# అనుముల వీర,బైలిక మహేందర్‌లకు దళిత రత్న అవార్డులు

**మాల సంగం అధ్యక్షుడు మాస శేఖర్, సెక్రెటరి మంచినీళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన ఘన సన్మానం**




**ఉప్పల్, ఏప్రిల్ 19(మీడియా టుడే):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, మేడ్చల్ మల్కాజ్గిరి అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి చేతుల మీదుగా దళిత రత్న అవార్డు అందుకున్న చిల్కానగర్ వాసులు అనుముల వీర,బైలిక మహేందర్.

తెలంగాణలో దళిత వర్గాల అభ్యున్నతి, సామాజిక సేవ,ఉద్యమాలలో కృషి చేసిన వారికీ దళిత రత్న అవార్డు ఇవ్వడం జరుగుతుంది. తెలంగాణ మాలి దశ ఉద్యమ కారుడు,మాల మహానాడు రాష్ట్ర నాయకుడు అనుముల వీర,గాయకుడు, కళాకారుడు బైలిక మహేందర్ లకు చిల్కానగర్ మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీతలు అనుముల వీర,బైలిక మహేందర్ మాట్లాడుతూ మాల సంఘం సభ్యులకి ధన్యవాదాలు తెలుపుతూ, మాకు ఈ అవార్డు రావడానికి సహకరించిన దళిత సంఘ నాయకులు బిట్ల వెంకటేష్ కి,మాస శేఖర్ కి,నీరుడు అంజాన్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.అంబేద్కర్ ఆశయసాధనకై ఎల్లా వేళల ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమం లో మాస శేఖర్, మంచినీళ్ల శ్రీనివాస్, కొంద్ర లింగస్వామి,దేవి పురుషోత్తం,కొంగర రామ చంద్రం, బెజ్జం రవి,పొడిశెట్టి కృష్ణ,కొమ్ము రాజశేఖర్, మాస దామోదర్, శ్రీనివాస్, పడిగం రాంనర్సయ్య, సాయి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభం

**ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి, జెడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు**

**మహబూబ్ నగర్ మీడియా టుడే ప్రతినిధి**

మహబూబ్ నగర్ బైపాస్ లో ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా మాజీ సీబీఐ జేడీ వి.వి. లక్ష్మీనారాయణ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కోత్వాల్, సయ్యద్ ఇబ్రహీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నాణ్యమైన విద్య ఎంతో కీలకమని తెలిపారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వంటి విద్యాసంస్థలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తు న్నాయని అభినందించారు.మాజీ సీబీఐ జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో




కూడిన విద్యను అభ్యసించలని సూచించారు. విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఉబేదుల్లా కోత్వాల్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విద్యతోపాటు క్రమశిక్షణ విలువలు నేర్పించలని తెలియజేశారు. సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ.. మహబూబ్ నగర్ ప్రాంతంలో ఈ విద్యాసంస్థ ప్రారంభం కావడం స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ మమత శ్రీనివాస్, కార్పొరేటర్లు ఎ. రామస్వామి, ఎ. నరసింహులు, ఉమర్ కోత్వాల్, పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ కె. నరసింహులు, పాఠశాల యాజమాన్యం మొహమ్మద్ యూనుస్, విక్రం రానా, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.

# హిందూ ధర్మ రక్షణకు నడుం బిగిద్దాం

**ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముక్ సామల కిరణ్**








**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్ / ఇల్లంతకుంట మండల రిపోర్టర్ :**

మీడియా టుడే , ఏప్రిల్ 19 : హిందూ ధర్మ రక్షణకు ప్రతి హిందువు నడుం బిగించాలని శ్రీశ్రీశ్రీ విష్ణుసేవా నందగిరి స్వామీజీ పిలుపునిచ్చారు. గాలిపెల్లి గ్రామ హరిహర దేవాలయంలో ఆదివారం నాడు జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. హిందుత్వము మానవాళి హితం కోరే ధర్మమని, హిందువు మతతత్వవాది కాదని ఆయన చెప్పారు. మతం వేరు, ధర్మం వేరు అని పేర్కొన్నారు. హిందువుగా హిందూ ధర్మాన్ని , సంస్కృతిని తెలుసుకుని ఆచరించాలని వివరించారు. కుటుంబం నుండి పరివర్తన కొరకు మహిళలు పాటుపడాలని కోరారు. దేవాలయాలను శక్తివంతము చేయాలని అన్నారు. హిందువులు కులాల వారీగా విభజించబడడం హేయమని , హిందువులు సమైక్యంగా కలిసి జీవించాలని అన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ దేశంలో హిందూ సంఘటన కొరకు ఆర్ ఎస్ ఎస్ . స్థాపన జరిగిందని చెప్పారు. హిందువులు స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవాలని సూచించారు . దేశభక్తి సంస్థ ఆర్.ఎస్.ఎస్ . అని, దేశభక్తులను తయారుచేయటమే ఆర్.ఎస్.ఎస్. వందేళు ్ళగా చేస్తుందని వివరించారు హిందూ చైతన్యంతో దేశంలో అన్ని రంగాలు పరిపుష్టం అయ్యాయని పేర్కొన్నారు . పంచపరివర్తనతో కుటుంబంలో మార్పులు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కుటుంబ జీవన విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ పర్యావరణ పరిరక్షణ, పౌర విధులు అందరము పాటించాలని పేర్కొన్నారు .సమ్మేళనంలో విద్యార్థులచే వేయబడిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నవి. సామూహిక భజనలతో సమ్మేళనం ఆద్యంతం ఆనందంగా ,కోలాహలంగా జరిగింది. హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ , కరీంనగర్ జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు , నిర్వహణ సమితి అధ్యక్షులు మల్లుగారి దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోమటి రెడ్డి శ్రీనివాస్, కోశాధికారి అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి,గాలిపల్లి సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి, నర్సక్క పేట గ్రామ సర్పంచ్ బెంద్రం శంకరమ్మ, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి రచన , నిర్వహణ సమితి సభ్యులు సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి మల్లుగారి రవీందర్ రెడ్డి, చిలుముల బాలనాగచారి, రమణారెడ్డి , సింగిరెడ్డి స్థయణరెడ్డి , కుంభం సూర్య నారాయణ, దురుముట్ల రాజయ్య సుదగోని వెంకటేశం , సమితి సభ్యులు , నర్సక్కపేట, జవారిపేట తాళ్లపెల్లి, పత్తికుంట పల్లె, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎన్ జి కుటుంబం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, సోదరులు




**అమీన్ పూర్/ పటాన్ చెరు ప్రతినిధి మీడియా టుడే ఏప్రిల్ 19 :**

ప్రస్తుత వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నందారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం బీరంగూడ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అమీన్ పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తన సోదరులు నందారం రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమారుడు సందీప్ గౌడ్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా తమ కుటుంబం ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చుతున్నామని తెలిపారు. అమీన్ పూర్ బీరంగూడ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

## నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్న తాత్కాలికంగా రద్దు చేసాం

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**




:సోమవారం జిలాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా జిల్లా యంత్రాంగం విధుల్లో నిమగ్నమై ఉన్నందున 20వ తేదీ సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రజావాణి రద్దు సమాచారం ప్రజలు గమనించి ఫిర్యాదులు ఇవ్వటానికి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన సూచించారు.

## చిలుకూరు గుట్టల్లో మట్టి రోడ్ల నుంచి ఇంటిగ్రేటెడ్ స్కూల్ రోడ్డు ఎత్తుగా నిర్మాణం

**రైతులకు ఇబ్బందులు**



**చిలుకూర్:-ఏప్రిల్ 19 (మీడియా టుడే )**

మండలంలోని గుట్టల్లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పరిసర ప్రాంతాల్లో మట్టి రోడ్ల కంటే చాలా ఎత్తులో రోడ్డు మరియు వరద నీటిని తట్టు కొనేందుకు అడ్డుగా గోడ నిర్మించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తగా నిర్మించిన రహదారులు భూమి స్థాయికి మించి ఉండటంతో వ్యవసాయానికి ఉపయోగించే గడ్డి ట్రాక్టర్లు, వరికోత యంత్రాలు, వడ్ల రవాణా వాహనాలు సులభంగా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.ఈ ఎత్తైన రోడ్ల కారణంగా పంటలను పొలాల నుంచి రహదారిపైకి తీసుకురావడం కష్టంగా మారిందని రైతులు తెలిపారు. ముఖ్యంగా వరి కోత సమయంలో యంత్రాలు పనిచేయడంలో ఆటంకాలు ఏర్పడుతున్నాయని, దాంతో సమయం మరియు ఖర్చు రెండూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని రైతులు ఆరోపిస్తున్నారు. వెంటనే రోడ్ల పక్కన ర్యాంపులు ఏర్పాటు చేయాలని, లేకపోతే రైతుల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లు పరిశీలన

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పి సిరిశెట్టి సంకీర్త్**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**

జిల్లాలో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా స్థలం, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలు మరియు సభా వేదికను వారు సమగ్రంగా తనిఖీ చేశారు.సభ ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న బారికేడ్లు, స్టేజ్ స్థితిగతులపై అధికారులను అడిగివివరాలుతెలుసుకున్నారు. పార్కింగ్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, అవసరమైతే అదనపు స్థలాన్ని చదును చేసి వాహనాల నిలుపుదల సౌకర్యాన్ని విస్తరించాలని సూచించారు వాలిప్యాడ్‌ను పరిశీలించిన సందర్భంగా,దుమ్ము ఎగరకుండా నీరు చల్లడంతో పాటు స్థలాన్ని సమంగా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,ఆర్అండబి ఈఈ రమేష్,డీఎస్పీసూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డులపై అపోహలు వద్దు

**టియుడబ్ల్యూజే (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షకార్యదర్శులు**

**క్యాతం సతీష్ కుమార్, శామంతుల శ్యామ్**




**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19:** అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై సాగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ కార్డులు అందుతాయని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) భూపాలపల్లి జిల్లాఅధ్యక్షుడు క్యాతం సతీశ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్ లు స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో పత్రిక ప్రకటన విడుదల చేసి ఈమేరకు వివరణ ఇచ్చారు.గతంలో మాదిరిగానే జీవో 252 నిబంధనల ప్రకారం అందరికీ కార్డులు అందుతాయని వారు తెలిపారు.చిన్న పత్రికలకు కార్డుల సంఖ్యను కుదిస్తారనే ప్రచారంలో వాస్తవం లేదని,ఈ విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.ఈ అంశాన్ని ఇప్పటికే మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని,గతంతో పోలిస్తే ఈసారి అత్యంత పారదర్శకంగా కార్డుల జారీ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారని వెల్లడించారు.అర్హత కలిగిన జర్నలిస్టులందరూ ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జర్నలిస్టుల ప్రయోజనాలు కాపాడతామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్,రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్,చిన్న పత్రికల సంఘం జిల్లాఅధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కొంకల సాంబయ్య,సీనియర్ జర్నలిస్టులు శ్రీశైలం,సట్ల మురళి,జిల్లా కమిటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొలానికి ట్యాంకర్ నీరే దిక్కు

**పంటలను కాపాడుకునేందుకు అన్నదాతల తంటాలు**

**నీళ్లు లేక ఎండుతున్న వరి - యాచారం మండలంలో రైతుల అవస్థలు**

**బోరుబావులపై ఆధారపడి వరి సాగు చేసే రైతుల పరిస్థితి అగమ్యగోచరం**



**యాచారం,మార్చి19(మీడియా టు డే)**

గ్రామాలలో తీవ్ర నీటి ఎద్దడి, భూగర్భ జలాలు అడుగంటడంతో రైతులు పంటలను కాపాడుకోవడానికి పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. వ్యవసాయ బావులలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయాయి. అసలే ఎండకాలం కావటం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో సాగు చేసిన వరి ఎండిపోయే పరిస్థితికి చేరింది. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో చుక్క నీరు దొరికే పరిస్థితి లేకుండాపోయింది. దీంతో రైతులు తమ పంటలను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలం నానక్ నగర్ గ్రామానికి చెందిన రైతు జోగు విజయ వరి పంటను దక్కించుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తుంది. భూగర్భ జలాలు అడుగంటడటంతో బోరు నుంచి నీరు రాక పొలం ఎండిపోతున్నది. చేతికొచ్చే పంటను కాపాడుకునేందుకు ట్యాంకర్లతో నీళ్ల తెచ్చి పంటను తడుపుతుంది. ఎకరం పొలానికి పది ట్యాంకర్లు పడుతున్నాయని, కండ్లెదుటే పంట ఎండిపోతుంటే గుండె తరుక్కుపోతున్నదని విలపించాడు. రోజుకు ట్యాంకర్లు తెప్పించమంటే భారీగా ఖర్చు చేయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశాడు .వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు నిండి వ్యవసాయ బావులు నీటితో కళకళలాడడంతో విజయ తనకున్న ఒక ఎకరనర పొలంలో వరిని సాగు చేశాడు. ఇంకో కొన్ని రోజులు గడిస్తే చేసిన కష్టం దక్కుతుందనగా నీళ్లు లేక సతమతమవుతున్నాడు.పంట కోత దశకు చేరుకోవడంతో ఎలాగైనా కాపాడుకోవాలని చేసేదేమీ లేక ట్యాంకర్ ద్వారా నీటిని తెచ్చి వరి పొలాలను తడుపుతున్నారు. వారం రోజులుగా మండలంలో ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. మండలంలో మరి కొందరు రైతులు ఇలానే ప్రయత్నిస్తూ పంటను దక్కించుకోవడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నారు.భూగర్భ జలాలు ఇంకిపోయి వేసవిలో వేసిన పంటలు ఎండిపోతున్నాయి. కళ్లెదుటే పంట ఎండిపోతుంటే రైతులు గుండె తరుక్కుపోతున్నారని, పెట్టుబడి రాదనే ఆందోళనతో కన్నీరు మున్నీరవుతున్నారు.

# గజ్వేల్‌లో డ్రగ్స్ వ్యతిరేకంగా 3కే రన్

**ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ మూడో వార్షికోత్సవం**

**యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలి**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలి.**



**గజ్వేల్ మీడియా టుడే (ఏప్రిల్ 19)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలనే లక్ష్యంగా పెట్టుకొని ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 3కె రన్ నిర్వహించారు. ఫౌండేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ 3కె రన్‌లో యువతి యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందుగా పాల్గొన్న వారందరికి నిర్వాహకులు మార్గదర్శకాలు వివరించారు గజ్వేల్ అదనపు సి.ఐ ముత్యం రాజు ముఖ్య అతిథిగా హాజరై 3కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ముందస్తుగా అవగాహన కల్పించడం చాలా అవసరం. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో చైతన్యాన్ని పెంపొందిస్తాయి అని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేయాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి అని పేర్కొన్నారు.3కె రన్ ముగిసిన అనంతరం విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులు అందజేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రశంస పత్రాలు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైద్యులు, పోలీస్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం సమాజంలో నిరంతర అవగాహన కార్యక్రమాలు అవసరమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ మల్లికార్జున్ ,ఇన్స్పైర్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ ఆ ప్రెసిడెంట్ పి. గోపాల్ వైస్ ప్రెసిడెంట్ కేతోజి వినోద్ కుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సుధాకర్. వెంకట్, విష్ణు,స్వామి ,భాస్కర్ , అక్బర్ ,సభ్యులు , ఇమ్రాన్ కరుణాకర్ , సాయి,లక్ష్మణ్ , తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న వాసవి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే , ఏప్రిల్ 19:**

ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవి జయంతి ఉత్సవాలను ఈనెల 26న ఘనంగా నిర్వహించుకుందామని విద్యానగర్ శ్రీ వాసవి మాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షులు గజవాడ ఆంజనేయులు అన్నారు. ఆదివారం నగరంలోని ఎమ్మార్ వైశ్య భవన్ లో విద్యానగర్ శ్రీవాసవీమాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం సర్వసభ్య సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సంఘం ఆదాయ వ్యాయాల చర్చించి ఆమోదం తెలిపారు. సంఘ స్థలంలో భవన నిర్మాణం పనులు అర్ధాంతరంగా ఆగిపోయినందున పనులు పూర్తి అయ్యే అవకాశాలు లేకపోవడంతో స్థలాన్ని అమ్మి, భవనా న్ని కొనుగోలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకోసం ఏకంగా సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి గట్టు ఆనందం, ఉపాధ్యక్షుడు కాచం సుదర్శనం, ముఖ్య సలహాదారుడు రాములు, మాజీ కోశాధికారి భూమయ్య, కోశాధికారి గౌరిశెట్టి రమేష్, శ్రీ వాసవి వృద్ధాశ్రమం చైర్మన్, వైశ్య సంఘం పట్టణ మాజీ కోశాధికారి ముత్యం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించిన గోమస్ శ్రీతేజకు సిపిఎం నాయకుల అభినందనలు.




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, మీడియా టుడే ప్రతినిధి: 19** అప్రైల్ 2026 : రాష్ట్ర స్థాయిలో 994 మార్కులు సాధించి నాలుగో ర్యాంకు పొందిన కాగజ్‌నగర్‌కు చెందిన ఇంటర్ విద్యార్థిని గోమస్ శ్రీతేజను సిపిఎం పార్టీ నాయకులు అభినందించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె. రాజన్న, సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, నాయకులు జాడి మల్లయ్య మాట్లాడుతూ శ్రీతేజ సాధించిన ఈ ప్రతిభ కాగజ్‌నగర్ ప్రాంతానికే కాకుండా మొత్తం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేసి, పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తే ఇలాంటి ప్రతిభలు మరింత వెలుగులోకి వస్తాయని తెలిపారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత కలిసి వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు విద్యా రంగంపై మరింత దృష్టి సారించి, సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో కూడా గోమస్ శ్రీతేజ మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

# అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు**




**కోదాడ, ఏప్రిల్ 19 (మీడియా టుడే)–:**

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గుడిబండ రోడ్డులో గల డీమార్ట్ నందు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఎలా ఆర్పాలో తగు జాగ్రత్తలు గురించి అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు డీ మార్ట్ సిబ్బందితో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు మీరు ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతాల్లోనే జరిగినప్పుడు కాకుండా మీరు నివాసం ఉంటున్న గ్రామాలలో జరిగినప్పుడు మీరు ఆ ప్రమాదాన్ని నివారించడానికి కూడా సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిమార్ట్ మేనేజ్మెంట్, ఫైర్ సిబ్బంది ఎం శ్రీనివాస్, లీడింగ్ ఫైర్ ఫైటర్ డి ప్రకాష్, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్లలో బారి వర్షం

**పిడుగుల పడి తాడి చెట్టు దగ్గం**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 19**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఒక్కసారిగా వాతావరణం మారి భారీ వర్షం కురిసింది. పట్టణంలోని 24వ వార్డు శివారులో ఆకాశం నుండి నిప్పులు కురిసినట్టుగా ఓ తాడి చెట్టుపై పిడుగు పడి చెట్టు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని పూర్తిగా కాలిపోయింది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులతో , పిడుగులు పడుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడవద్దని అధికారులు హెచ్చరించారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రాణహాని జరగలేదు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వచ్చిన మందు పిచికారి చేసే డ్రోన్ ప్రారంభోత్సవంలో ప్పిన ప్రమాదం పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి గాయాలు



**కుల్కచర్ల, ఏప్రిల్ 19(మీడియా టుడే)**

:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మందు పిచికారి చేసే డ్రోన్ ప్రారంభోత్సవంలో పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి ప్రమాదం తప్పింది.ఆదివారం నాడు కుల్కచర్ల మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం దగ్గర పొలంలో మందు పిచికారి డ్రోన్ ప్రారంభ సమయంలో అకాస్మాత్తుగా డ్రోన్ కింద పడి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తో పాటు పలువురికి గాయాలయ్యాయి అనంతరం వారికి పరిగి ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు.

# నేడు మేడిగడ్డ కాలేశ్వరం జరిగే ముఖ్యమంత్రి పర్యటన

**కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి"**

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు**

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**
నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర పరిశ్రమల ఐటీ అసెంబ్లీ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రులతో కలిసి మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ, కాళేశ్వరంలో పర్యటిస్తారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర. సత్యనారాయణ రావు భూపాలపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించనున్న కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మత్స్య శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి " రెండో విడత " రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తారని కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు, మహిళలు , యువకులు రండి కదలి రండి, పెద్దసంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, పీసీసీ సభ్యులు మధు, టౌన్ అధ్యక్షులు దేవన్, కౌన్సిలర్లు సహదేవ్ రాధా కురుమల శ్రీనివాస్, నాయకులు దాట్ల శ్రీనివాస్, ఆకుల మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఎండలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ అనిల్ కుమార్**

**మీడియా టుడే మధిర:**



ఎండలు మెండుగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మధిర ప్రభుత్వ వైద్యులు ఎండి కనకపుడి అనిల్ కుమార్ తెలిపారు. ఉష్ణోగ్రతలు 40ళీ పైగా నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వడదెబ్బ భారీ పడకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మరి ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులు తో బాధపడుతున్న వారు ప్రయాణాలు తగ్గించుకొని ఉదయం 11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని పేర్కొన్నారు.ముఖ్యమైన విషయాలలో వెళ్ళవలసి వస్తే తలకు టోపీ, ముఖానికి రుమాల్ కట్టుకొని వెళ్లాలని, తగినంత నీరు, పండ్లు రసాలు,కొబ్బరినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని, మద్యం, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. వడదెబ్బ లక్షణాలను కళ్ళు తిరగడం, వాంతులు, అలచట, శరీర ఉష్ణోగ్రత పెరగటం వంటి లక్షణాలను గుర్తించి వెంటనే వారికి ఓఆర్ఎస్ ద్రావణం ఇప్పించాలని,మెరుగు పడకపోతే మెరుగైన వైద్యం కోసం మధిర ఎన్జీవో కాలనీలోని వంద పడకల ఆసుపత్రికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కేంద్రంలో, ప్రాథమికో ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అక్రమ మట్టి టిప్పర్లను పట్టుకొని సీజ్ చేసిన తాసిల్దార్

**మీడియా టుడే మధిర:**



అనుమతులు లేకుండా అక్రమ మట్టి తోలుతున్న టిప్పర్ను పట్టుకొని సీజ్ చేసిన తాసిల్దార్ మన్నే ఉషా శారద. ఎర్రుపాలెం మండలం మాము నూరు రెవెన్యూ పరిధిలోని నరసింహాపురంలోని మట్టిగుట్ట నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ను ఆదివారం తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకొని సీజ్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ కానీ ఇసుక గాని తరలించిన తమ దృష్టికి తెస్తే వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిపిఓలు ఆమెకు సహకరించారు

## జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ డాక్యుమెంట్స్ అందజేత

**-మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి**



**మహబూబ్‌నగర్. ఏప్రిల్19(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా కోయిలకొండ మండలంలో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు పదిహేను లక్షల ఉచిత ఇన్సూరెన్స్,15 లక్షల ఆస్పత్రి ఖర్చులకు సొంత డబ్బులతో చేయించిన ఇన్సూరెన్స్ బాండ్లను మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, జర్నలిస్టులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన తెలియజేశారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏదైనా సరే తమ దృష్టికి తీసుకురావాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య, నారాయణపేట మాజీ ఎంపీపీ అమ్మ కొల్ల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బచ్చిరెడ్డి, రవి ,మల్లయ్య యాదవ్, లక్కీ లక్ష్మణ్,కే రాజు, భరత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బైండ్ల కులస్థులను సంప్రదాయ కళాకారులను ఆదుకోవాలి

**సనాతన ధర్మం, హిందూ సంప్రదాయం విలువలను నిలబెట్టే ఈ బైండ్ల కళాకారులు**

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 19:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బైండ్ల కులస్థులు, సంప్రదాయ కళాకారులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. తరతరాలుగా సనాతన ధర్మం, హిందూ సంప్రదాయం, సంస్కృతి విలువలను సమాజానికి తెలియజేస్తూ, ఆచారాలు, పూజలు, జాతరలు, గ్రామీణ సంస్కృతిని నిలబెట్టడంలో బైండ్ల కళాకారుల పాత్ర అపారమైనది.అయితే కాలం మారుతున్న కొద్దీ వారి వృత్తికి ఆదరణ తగ్గిపోవడం, జీవనోపాధి అవకాశాలు లేకపోవడం వలన ఈ కళాకారులు తీవ్ర కష్టాల్లో కూరుకుపోయారు. ప్రభుత్వాలు ప్రత్యేక గుర్తింపు ఇచ్చినా, వారి జీవన భద్రతపై సరైన చర్యలు తీసుకోవడం లోపించింది.ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి బైండ్ల కళాకారునికి గౌరవప్రదమైన జీవితం కోసం నెలసరి పెన్షన్ మంజూరు




చేయాలని మా గట్టిగా డిమాండ్ చేస్తున్నాం.

**మా ప్రధాన డిమాండ్లు:**
రాష్ట్రంలోని అన్ని బైండ్ల కులస్థుల గుర్తింపు నమోదు చేపట్టాలి అర్హులైన ప్రతి కళాకారునికి నెలసరి పెన్షన్ మంజూరు చేయాలి సంప్రదాయ కళలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పథకాలు అమలు చేయాలి యువతలో ఈ కళలపై ఆసక్తి పెంచేందుకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.సనాతన ధర్మం, హిందూ సంప్రదాయం విలువలను నిలబెట్టే ఈ బైండ్ల కళాకారులను ఆదుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యతగా భావించి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా బైండ్ల కులస్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం

# ఖమ్మం జిల్లా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి

**-పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మేకల మల్లిబాబు యాదవ్ పుచ్చకాయల వీరభద్రం.**



అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ
ALL INDIA YADAV MAHASABHA
ఖమ్మం జిల్లా.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 3 లక్షలకు పైగా యాదవులు ఉన్నారని, గత సాధారణ ఎన్నికల్లో గణనీయమైన స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి వెన్నంటి ఉండి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించుకోవడం జరిగిందని, జనాభా ప్రాతిపదికన జిల్లాస్థాయిలో రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవులకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆదివారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, గుజ్జర్లపూడి రాంబాబు, తోటకూరి శివయ్య లతో కలిసి పిసిసి అధ్యక్షుని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కురుమ యాదవుల సమస్యలను గత ప్రభుత్వం విస్మరించడాన్ని తట్టుకోలేక రాష్ట్రవ్యాప్తంగా యాదవులు కురుమలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారని, దానిలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి యాదవులు సహకరించారని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ అధికారిక కార్యక్రమం చేపట్టినా దానిని యాదవులు విజయవంతం చేస్తున్నారని,బీసీ కులాలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరములు పూర్తయినప్పటికీ యాదవులకు ఎలాంటి పదవులు కల్పించకపోవడం దురదృష్టకరమని, యాదవుల ఐక్యత వల్ల గత ప్రభుత్వం గుడ్డిలో మెల్ల లాగా జిల్లా డిసిసిబి చైర్మన్ పదవి ఇచ్చిందని, తెలిపారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గొర్రెల సంఘాల సభ్యులకు రెండు లక్షల రూపాయలు రుణం సదుపాయం కల్పిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని, గీత వృత్తిదారులకు మత్స్యకారులకు లాగా ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి ఎక్స్ గ్రేషియాప్రకటించాలని, రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల యూనియన్లకు ఎన్నికలు నిర్వహించాలని, కోకాపేటలో యాదవులకు కేటాయించిన భవనాన్ని వెంటనే అప్పగించాలని, పిసిసి అధ్యక్షుల ను కోరడం జరిగిందని, దీనిపై వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా ఈ విషయాలన్నింటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం.రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్, ధనియాకుల వీరన్న యాదవ్, ఏపూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం మండల స్థాయి కబడ్డీ పోటీలు

**నడిగూడెం ,ఏప్రిల్ 19ం మీడియా టుడే):**
కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ కబడ్డీ ప్రీమియం 4, 5 తారీకులలో కోదాడ నందు జర గబోవు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలకు ముందుగా నడిగూడెం మండల స్థాయి కబడ్డీ పోటీలు 20,21,తేదీల్ల్లోగ్గానూ నడిగూడెం నందు నిర్వహించబడును అని మండల స్థాయి ఈ క్రీడల ఇన్చార్జి పి ప్రకాశంగ్రాణ.ఒక ప్రకటనలో తెలిపారు, ఈ పోటీలలో క్రీడాకారుల యొక్క ఆధార్ కార్డు ని ఆధారం చేసుకొని ఆయా గ్రామం నుంచి మాత్రమే పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు ఒరిజినల్ తీసుకొని రావాల్సిందిగా తెలియపరిచినారు. ఈ క్రీడలో పూర్తిగా లిసూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి సహకారంతో నిర్వహించబడును.ఈ క్రీడల్లో పాల్గొనదలచిన జట్లు కింద ఈ నెంబర్లకు సంప్రదించగలరు. 9912967894,6303560316.2..అదేవిధంగా కోదాడ కేంద్రంగా కత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యపేట జిల్లా పోలీస్ వారి సహకారంతో రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ కోదాడ. అన్న నినాదంతో ఝుం 2వ తారీకు ఉదయం 5 గంటలకు 5కె రన్ పోటీలు నిర్వహించబడును. పాల్గొనబోవు క్రీడాకారులు ఏప్రిల్ 30 తారీఖు లోపల రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి. ఈ కార్యక్రమంలో మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు పేరెల్లి కోటి గారు, ప్రధాన కార్యదర్శి కరుణాకర్ గార్భూజు ల్భూణ లు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ఆక్టోపస్ 2.0 విజయవంతం

**పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్**

**దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ సైబర్ మోసాల నెట్‌వర్క్‌ను హైదరాబాద్ పోలీసులు ఛేదించారు.**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 19:**
'ఆపరేషన్ ఆక్టోపస్-2.ూ' పేరుతో నిర్వహించిన ఈ భారీ ఆపరేషన్‌లో మొత్తం 9 రాష్ట్రాల్లో సోదాలు నిర్వహించి,బ్యాంకు అధికారులు సహా 52 మంది నిందితులను అరెస్టు చేశారు.పెట్టుబడి స్కామ్‌లు, ట్రేడింగ్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ పేరుతో అమాయకులను బెదిరించి భారీగా సొమ్ము దోచుకుంటున్న ముఠాలకు అండగా నిలుస్తున్న బ్యాంకు అధికారులే లక్ష్యంగా ఈ ఆపరేషన్ సాగింది. నిందితుల్లో 32 మంది బ్యాంకు అధికారులు, 15 మంది మ్యూల్ ఖాతాదారులు, ఐదుగురు మధ్యవర్తులు ఉన్నారు.సైబర్ నేరగాళ్లతో కుమ్మక్కైన కొందరు బ్యాంకు అధికారులు.. వారి కోసం అక్రమంగా బ్యాంకు ఖాతాలు (మ్యూల్ అకౌంట్స్) తెరిచి ఇస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ వి. అరవింద్ బాబు, ఏసీపీ ఆర్.జి. శివ మారుతి నేతృత్వంలో 16 ప్రత్యేక బృందాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ జరిపిన దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి.బాధితుల సొమ్మును దారి మళ్లించేందుకు నేరగాళ్లు ఏకంగా 350 బ్యాంకు ఖాతాలను వినియోగించారు. ఈ ఖాతాలకు దేశవ్యాప్తంగా నమోదైన సుమారు 850 సైబర్ కేసులతో సంబంధం ఉంది. వీటి ద్వారా దాదాపు రూ.150 కోట్ల మేర మోసాలు జరిగినట్లు దర్యాప్తులో తేలింది.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన కోదాడ విద్యార్థి



**కోదాడ, ఏప్రిల్ 19 (మీడియా టుడే)-:**
సూర్యాపేటలోని టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లా చెస్ అసోసియేషన్ వారు ఆదివార జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు. ఈ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి అండర్ 11 చదరంగం పోటీలలో కోదాడ తేజ విద్యాలయ లో 5వ తరగతి చదువుతున్న పశ్య జతిన్ రెడ్డి అవుట్ ఆఫ్ 5 రౌండ్స్ కు గాను 5 పాయింట్లు సాధించి ఉమ్మడి నల్గొండ అండర్ 11 ఛాంపియన్ గా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపీ కావడం జరిగింది. విజేతగా నిలిచిన జతిన్ కు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ , కార్యదర్శి యల్. సతీశ్ కుమార్ ధవన్ పత్రం, జ్ఞాపిక అందజేశారు. ఈ విజయం పట్ల తేజ విదాలయ ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి, మరి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కోచ్ కొండా నరసింహారావు మరియు విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## తెలంగాణ సత్తెమ్మకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కన్నీటి నివాళి



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఏప్రిల్ 19 :**
వేములవాడ నియోజకవర్గం అగ్రహారానికి చెందిన ప్రముఖ ఉద్యమకారురాలు తెలంగాణ సత్తెమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు ... ఆమె పార్థివ దేహానికి నివాళులర్పించి కేటీఆర్ పాడె మోశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సత్తెమ్మ చురుకైన పాత్ర పోషించారు. ఉద్యమ సమయంలో ప్రతిరోజూ పాల్గొంటూ, "జై తెలంగాణ" నినాదమే ఊపిరిగా జీవించిన ధీరవనిత ఆమె. అని అన్నారు స్వరాష్ట్ర సాధన కోసం సత్తెమ్మ చేసిన పోరాటం, ఆమె అంకితభావం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ కేటీఆర్ ఆమెకు కన్నీటి వీడ్కోలు పలికారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 19**
తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ దీ,జుఁ గారితో ఎమ్మెల్యే ఆప్యాయంగా తీసిన సెల్ఫీ పిక్ ఛాయాచిత్రం.లకొండపల్లి మండల పర్యటనలో భాగంగా ఈరోజు వెల్జల్ గ్రామంలో నెలకొల్పిన నూతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి వారి గొప్పతనాన్ని కొనియాడారు ప్రపంచానికి చరిత్రను వెలికి తీసి వారి యొక్క చరిత్రను పుస్తకాల రూపంలో రూపొందించి ఆవిష్కరించాలని ఎమ్మెల్యే గౌడ సంఘం నాయకులను కోరారు గౌడ సంఘం నేతల కోరిక మేరకు గౌడ సంఘం బిల్డింగ్‌కి 5 లక్షలు శాంక్షన్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండలం ముఖ్య నాయకులు గౌడ సంఘం నాయకులు విలేకరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి కుల బాంధవులకు కృతజ్ఞతలు తెలిపిన నూతన కమిటీ

**కుమురం భీం ఆసిఫాబాద్, మీడియా టుడే ప్రతినిధి కాగజ్ నగర్, ఏప్రిల్ 19:**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎల్ల గౌడ్ తోటలో గల పద్మశాలి కమ్యూనిటీ హాలులో ఆదివారం నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి సేవా సంఘం కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షునిగా గుల్లపల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా వడ్నాల వెంకన్న, కోశాధికారిగా కొక్కుల మురళి, జాయింట్ సెక్రటరీగా బోగ వెంకటేశం ఎన్నికైనట్లు తెలిపారు. తమను ఎన్నుకున్న పట్టణంలోని పద్మశాలి కుల బాంధవులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పద్మశాలి కులానికి చెందిన వారికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా త్వరలో పూర్తి స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# నేడు మేడిగడ్డ కాలేశ్వరం జరిగే ముఖ్యమంత్రి పర్యటన

**కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి"**

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు**



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**
: నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర పరిశ్రమల ఐటీ అసెంబ్లీ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఇతర మంత్రులతో కలిసి మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ, కాళేశ్వరంలో పర్యటిస్తారని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర. సత్యనారాయణ రావు భూపాలపల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాటారం మండలం నస్తూరిపల్లిలో రైతు సోదరుల కోసం నిర్వహించనున్న కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మత్స్య శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,వరంగల్ ఎంపీ కడియం కావ్య తో కలిసి " రెండో విడత " రైతు భరోసా నిధుల్ని విడుదల చేస్తారని కాటారంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతులు, మహిళలు , యువకులు రండి కదలి రండి, పెద్దసంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, పీసీసీ సభ్యులు మధు, టౌన్ అధ్యక్షులు దేవన్, కౌన్సిలర్లు సహదేవ్ రాధా కురుమల శ్రీనివాస్, నాయకులు దాట్ల శ్రీనివాస్, ఆకుల మహేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**- సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు**

**కుమురం భీం ఆసిఫాబాద్, ఏప్రిల్ 19: మీడియా టుడే ప్రతినిధి**
జిల్లాలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి అటవీ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. డీఎఫ్ఓ నీరజ్ కుమార్ టిబ్రేవాల్‌తో కలిసి పెంచికల్పేట్, బెజ్జూర్, చింతలమానేపల్లి, సిర్పూర్ మండలాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పెంచికల్పేట్ రేంజ్ పరిధిలోని అగరగూడ, గుండెపల్లి గ్రామాల్లో ఎలక్ట్రిక్ ఇండక్షన్ పొయ్యిలను పంపిణీ చేసి, గుండెపల్లిలో సోలార్ హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. అనంతరం బెజ్జూర్ రేంజ్‌లోని ఇందిర్గాం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్యాస్ సిలిండర్లు, ఇండక్షన్ పొయ్యిలను ప్రజలకు అందజేశారు. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామంలో భీమన్న గుడి వద్ద చేతిపంపును ప్రారంభించి, ఇండక్షన్ పొయ్యిలను పంపిణీ చేశారు. అలాగే సిర్పూర్ రేంజ్ పరిధిలోని హుడ్కిలి గ్రామంలో చేతిపంపును ప్రారంభించి, ఇండక్షన్ పొయ్యిలను అందజేశారు. అనంతరం పునరుద్ధరించిన సిర్పూర్ రేంజ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ అధికారుల చొరవతో మారుమూల ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు, సోలార్ లైట్ల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మహిళలకు గ్యాస్ సిలిండర్లు, ఇండక్షన్ పొయ్యిలు



అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. వన్యప్రాణులు, అటవీ సంరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి భార్గవ్ కుమార్, ఎఫ్డీఓ అప్పయ్య, ఎఫ్ఆర్ఓలు అనిల్ కుమార్, శ్రావణ్, ముసవీర్, ప్రవీణ్ కుమార్, డీఆర్ఓ శశిధర్ బాబు, ఎంపీడీఓ మహేందర్ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, ఫారెస్ట్ సిబ్బంది, సర్పంచ్లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికఎండలకుప్రజలుఅప్రమత్తంగా ఉండాలి.డాక్టర్ గీత

**నేలకొండపల్లి ఏప్రిల్ 19 మీడియా టుడే**
ఎండలు మెండుగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోదుల బండ ప్రభుత్వ వైద్యాధికారి. డాక్టర్ గీత చెప్పారు. ప్రస్తుతంఉష్ణోగ్రతలు40లీపైగా నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వడదెబ్బ భారీన పడకుండాతగు జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ గీత సూచించారు. ముఖ్యంగా వృద్ధులు,చిన్నారులు,గర్భిణీలు,దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడుతున్న వారు ప్రయాణాలు తగ్గించుకొవాలని ఆమె చెప్పారు. ఉదయం11 నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇళ్ల నుంచి బయటకు రావద్దని పేర్కొన్నారు. తప్పనిసరి పరిస్థితిలో బయటకు వెళ్ళవలసి వస్తేతలకు టోపీ, ముఖానికి రుమాల్ కట్టుకొని వెళ్లాలని, తగినంత




నీరు,పండ్లు రసాలు,కొబ్బరినీళ్లు.ఎక్కువగా తీసుకోవాలని ఆమె చెప్పారు,మద్యం,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలన్నారు. వడదెబ్బ లక్షణాలుకళ్ళు తిరగడం, వాంతులు, అలచట, శరీర ఉష్ణోగ్రత పెరగటంవంటి లక్షణాలను గుర్తించిన వెంటనే వారికి ఓఆర్ఎస్ ద్రావణం ఇప్పించాలని,మెరుగు పడకపోతే మెరుగైన వైద్యం కోసం దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు పేషెంట్ ను తీసుకువెళ్లాలని ఆమె సూచించారు. ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కేంద్రంలో, ప్రాథమికో ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ గీతచెప్పారు.

# అధికారిక వివరణ తెలంగాణ ప్రభుత్వం

**ఎంఎంటిఎస్ (వీమీూ) రైళ్లలో ప్రయాణీకులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలనే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం, దక్షిణ మధ్య రైల్వే పరిశీలిస్తున్నాయి.**



Lr to spl CS PDF

प्रमुख मुख्य वाणिज्य प्रबंधक
दक्षिण मध्य रेलवे
रेल निलयम, सिकंदराबाद-500 003.
Principal Chief Commercial Manager
South Central Railway
Rail Nilayam Secunderabad-500 003.

इति पाण्डेय, अई.आर.टी.एस.
ITY PANDEY, IRTS

भारत सरकार Govt. of India
रेल मंत्रालय Ministry of Railways

No. C.210/G.I/MMTS/Fare Structure/Vol.I Date: 13.04.2026

To

Special Chief Secretary to Government,
Hyderabad Metropolitan Area & Urban Development Department
& Sports Department,
Government of Telangana,
Hyderabad

Sir,

Sub: Implementation of Free Ridership scheme of All Categories of Passengers in MMTS.

Ref: Hyderabad Metropolitan Area (HMA) and Urban Development Department & Sports Department, Government of Telangana letter No.MA&UD/SplCS/Pesh/21, dated 07.04.2026.

*****

This is with reference to the proposal received from the Government of Telangana regarding implementation of free ridership scheme for all categories of passengers using MMTS services.

A Draft Memorandum of Understanding (MoU), outlining the terms of reference for implementation of free ridership scheme for all categories of passengers in MMTS, may be submitted to this office for further processing and obtaining approval of Railway Board.

MMTS services are presently being operated based on passenger demand and subject to operational constraints. In this regard, South Central Railway reserves the right to determine the number of services to be operated, along with their timings. Facilities at MMTS stations are provided as per extant Railway Board norms. Also your kind attention is invited towards the dues from State Government of Telangana, payable to Railways towards implementation of MMTS Phase-II project. This is to the tune of Rs.491.45 Cr.

13/4/26
(Ity Pandey)
Principal Chief Commercial Manager

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఏప్రిల్ 19:తెలంగాణ ప్రభుత్వం**
ఎంఎంటిఎస్ (వీమీూ) రైళ్లలో ప్రయాణీకులకు ఉచిత ప్రయాణ విషయానికి సంబంధించి సోషల్ మీడియాలో కొన్ని అకౌంట్లు ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయి. ఈ విషయమై, దక్షిణ మధ్య రైల్వేకు అధికారికంగా ప్రతిపాదనను కూడా సమర్పించడం జరిగింది. ఈ ప్రతిపాదనను, తెలంగాణ ప్రభుత్వం తరపున హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా (ఎహీూ), పట్టణాభివృద్ధి శాఖ సమర్పించాయి.

**అధికారికంగా చెప్పిన విషయాలు:**
ఈ ప్రతిపాదనను, ఏప్రిల్ 7, 2026 నాడు, లేఖ సంఖ్య: MA&UD/SplCS/Pesh/21 ద్వారా పంపారు. ఈ ప్రతిపాదనకు దక్షిణ మధ్య రైల్వే బదులిచ్చింది:్ద దీనిని అమలు చేయడానికి, టర్మ్స్ డ కండిషన్స్ తో కూడిన ఒప్పందాన్ని (వీశీఖ) సమర్పించమని కోరింది. ప్రస్తుతం ఎంఎంటిఎస్ సేవలు, ప్రయాణీకుల సంఖ్య, ఇతర అంశాలను దృష్టిలో పెట్టుకుని నడుపుతున్నామని తెలిపింది. ఈ ప్రతిపాదనను తదుపరి చర్యల కోసం రైల్వే బోర్డు ఆమోదానికి పంపాల్సి ఉంటుందని కూడా తెలిపింది. ప్రస్తుతానికి, ఈ విషయమై తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది. ఎందుకంటే, ఈ విషయం ప్రస్తుతానికి పరిశీలనలోనే ఉంది. ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే? ఈ కింది విషయాలలో నిర్ణయం తీసుకోడానికి, దక్షిణ మధ్య రైల్వేకు మాత్రమే అధికారం ఉంటుంది:

**- ఎన్ని రైళ్లను నడపాలి**

**- ఏ సమయాలలో ఈ రైళ్లను నడపాలి**

- ఎంఎంటిఎస్ స్టేషన్లలో కల్పించే సౌకర్యాలు అన్నీ కూడా, రైల్వే బోర్డు నిబంధనల ప్రకారం కల్పించబడతాయి. రైల్వే బోర్డుకు పంపే తుది ప్రతిపాదనలో అన్ని అంశాలను చేర్చి పంపించాలి. అనంతరం, ఈ విషయంలో ఒక తుది నిర్ణయం వెలువడుతుంది. కనుక, ప్రజలు, సామాజిక మాధ్యమాలలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే అధికారిక ప్రకటనను మాత్రమే నమ్మాలని తెలియజేస్తున్నాము.

## నేడు జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ గణపురం మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్



**భూపాలపల్లి /గణపురం మీడియా టుడే ఏప్రిల్ 19:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో జరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ తెలిపారు. సోమవారం రోజున సాయంత్రం 4:00గంటలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చలో కాటారం బహిరంగ సభ విజయవంతం చేయాలని రైతులు,అన్ని గ్రామాల గ్రామ కమిటీ ,అధ్యక్షులు,మహిళలు, నాయకులు, యువజన నాయకులు,సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభ విజయవంతం చేయాలని రేపాక రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## పాలవరం: నర్సరీని పరిశీలించిన ఎక్సైజ్ ఎస్సై



**అనంతగిరి ఏప్రిల్ 19 మీడియా టుడే-:**
పాలవరంలోని ప్రభుత్వ నర్సరీ, తాటి వనాలను ఎక్సైజ్ ఎస్సై యాదయ్య ఆదివారం పరిశీలించారు. మొక్కల సంరక్షణ, నీటి సరఫరాపై సర్పంచ్ నరేష్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా మొక్కలను కాపాడేందుకు నర్సరీని గ్రామస్థులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. తాటి వనాల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, ఎన్నారై రవి, మట్టపల్లి శ్రీను గ్రామ పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యడవల్లి పుల్లారావు



**చిలుకూరు ఏప్రిల్ 19 (మీడియా టుడే)-:**
చిలుకూరు గ్రామానికి చెందిన గండు సావిత్రి భర్త వెంకట్ నారాయణ కి కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి పద్మావతి రెడ్డి కార్యాలయము నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యడవల్లి పుల్లారావు మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా తోడుంది ఆదుకుంటుంది అని అన్నారు

## కాలేశ్వరం ఆలయ పున ప్రతిష్ట పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ సంకీర్త్



**భూపాలపల్లి మీడియా టుడే**
ఏప్రిల్ 19: 20 తేది సోమవారం కాళేశ్వరం ఆలయ పున ప్రతిష్ట పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపధ్యంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్, ఐ ఎస్ డబ్ల్యూ అధికారులతో కలిసిపరిశీలించారు.ఈ సందర్భంగా హెలిప్యాడ్, అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు.అంబులెన్సులు, అత్యవసర వైద్య సేవలకు వైద్యులను అందుబాటులో ఉంచాలని సూచించారు.అలాగే సేఫ్ హౌస్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## స్టీల్ సామగ్రి వితరణ



**రాయికల్-మీడియా టుడే-ఏప్రిల్ 19:**
రాయికల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు మండలంలోని ఇటిక్యాలకు చెందిన కీర్తిశేషులు చౌడారపు భూమయ్య --కిష్టు బాయి జ్ఞాపకార్థం వారి మనుమలు పర్యావరణ పరిరక్షణలో బాగంగా ఆదివారం స్టీల్ సామగ్రిని వితరణ అందజేశారు. దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించేందుకు 100 స్టీల్ ప్లేట్లు, 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు,1బీరువా అందజేశారు. ఈ సందర్భంగా చౌడారపు రాజు--గంగాభవాని, చౌడారపు శ్రీధర్--అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్--శ్వేత, చౌడారపు కిరణ్--పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఇందు కళాశాల యాజమాన్యం వేధింపులతో విద్యార్థి ఆత్మహత్య





**ఇబ్రహీంపట్నం, మార్చి 19(మీడియా టు డే)**
ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ గ్రామ పరిధిలో ఉన్న శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, వేధింపుల కారణంగా 22 ఏళ్ల బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా, గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన మ్యాదరి ప్రణీత్ కుమార్(22).. తండ్రి కాంట్రాక్ట్ ఆర్టీసీ డ్రైవర్గా పనిచేస్తుండగా.. హయత్నగర్లోనే తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. విద్యార్థి శ్రీ ఇందు కళాశాలలోమూడో సంవత్సరం చదువుతున్నాడు. కాలేజీలో హాజరు తక్కువగా ఉందని పేర్కొంటూ, హాల్ టికెట్ జారీ చేయడానికి కృష్ణమూర్తి అనే వ్యక్తి డబ్బులు డిమాండ్ చేసినట్లు 30 నిమిషాల పాటు క్లాస్ రూమ్ లో నిల్చోపెట్టి ఫీజు కట్టవలసిందే అని బెదిరింపులకు గురి చేయడంతో మనస్థాపానికి చెంది ఇంట్లో ఫ్యాన్ కి ఉరేసుకొని చనిపోయాడనీ ఆరోగ్య సమస్యలను విస్మరించి, అందరి ముందు అవమానించారని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కళాశాల వద్దకు కుటుంబ సభ్యులు చేరుకొని విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. కాసేపు కళాశాల వద్ద ఉద్రేకత నెలకొంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీస్ లు తెలిపారు.

# రైతుల సంక్షేమం కోసం రెండవ విడత రైతు భరోసా

### 5563 కోట్లనిధులు విడుదల రాష్ట్ర ముఖ్యమంత్రి

### రాష్ట్ర వ్యవసాయ సహకార జౌళి చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19**
:రైతుల సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా కింద రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 5563 కోట్ల రూపాయలు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి, చేనేతల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.ఆదివారం కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో సోమవారం జరగనున్న రైతు భరోసా నిధుల విడుదల బహిరంగ సభను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి భారత దేశంలో లక్షా 10 వేల కోట్లు ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్ర మని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నిధులు, నీళు ,, నియామకాల మీద ఏర్పడిన గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తరతరాలకు ఉపయోగపడేలా నివేదికల ఆధారంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం అభివృద్ధికి 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటలకు అనుగుణంగా ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండు దఫాలుగా 12,000 వేల రూపాయలు రైతు భరోసా విడుదల చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తదుపరి 73 లక్షల మంది రైతులకు కోటి 15 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు.రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రైతాంగ సోదరులకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత రైతు భరోసా విడుదల కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారం మండలం నస్తురుపల్లి నుండి నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు, రైతు భరోసా, సన్నవడ్లకు క్వింటాళ్లుకు 500 రూపాయలు బోనస్ చెల్లిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజును చేసేందుకుముందుకెళ్తున్నామన్నారు. ముఖ్యమంత్రి సోమవారం కాళేశ్వరం సందర్శించి స్వామిని దర్శించుకుంటారని, కాళేశ్వరం అభివృద్ధికి సంబంధించిన 200 కోట్ల రూపాయలతో చేపట్టిన మాస్టర్ ప్రణాళిక కార్యక్రమానికి భూమి పూజ, శిలాఫలకం ఆవిష్కరణ తదుపరి, మేడిగడ్డ సందర్శన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి, సహచర మంత్రులు పాల్గొననున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం నాణ్యతలేని బ్యారేజీ నిర్మాణం వల్ల వినియోగించేందుకు వీలుపడకపోవడంతో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి అధికారులు పుణే పులతో ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్టును వినియోగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో లక్ష కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. గత.ప్రభుత్వం ప్రాజెక్టు కట్టడానికి ప్రాధాన్యత ఇచ్చారు కానీ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన తెలిపారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జలవనరుల సంగం నివేదపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల సొమ్మును సద్వినియోగం చేసి ప్రాజెక్టు ఉపయోగపడాలన్న ఆలోచనతో ఉన్నామని తెలిపారు. సీఎం ఈ ప్రాంతానికి రావడం, రైతు భరోసా నిధులు చేయడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యకమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రం ముఖ్యమంత్రి పర్యటన వివరాలు

**జయశంకర్ భూపాలపల్లి మీడియా టుడే జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఏప్రిల్ 20వ తేదీ సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించ నున్నారు.పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి.మధ్యాహ్నం 1.45 గంటలకు నివాసం నుంచి బయలుదేరి 2.00 గంటలకు బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా 3.00 గంటలకు కాళేశ్వరం ఆలయానికి చేరుకుంటారు.3.05 నుండి 3.25 గంటల మధ్య శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసి, ఆలయంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు.3.30 గంటలకు కాళేశ్వరం నుంచి బయలుదేరి 3.45 గంటలకు మహాదేవపూర్ మండలం మేడిగడ్డకు చేరుకుంటారు. అక్కడ 3.45 నుండి 4.30 గంటల వరకు మేడిగడ్డ బ్యారేజ్ ప్రాంతాన్ని పరిశీలిస్తారు.4.35 నుండి 5.30 గంటల వరకు అంబట్‌పల్లి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. అనంతరం 5.35 నుండి 6.00 గంటల వరకు మీడియా సమావేశంలో పాల్గొంటారు.6.00 గంటలకు మేడిగడ్డ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 6.30 గంటలకు కాటారం మండలం నస్తూరపల్లి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ 6.30 నుండి 7.45 గంటల వరకు రైతు భరోసా పథకం రెండో విడత నిధులను విడుదల చేస్తారు.తదుపరి 7.45 గంటలకు నస్తూరపల్లి నుంచి బయలుదేరి రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసానికి చేరుకుంటారు.

# తక్కువగా బయటకు వెళ్ళండి ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోండి

### చారకొండ మోహన్ కుమార్



**మీడియా టుడే న్యూస్ చిన్నంబావి ఏప్రిల్ 19**
చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్న వేళ తగు జాగ్రత్తలు తీసుకొని ఉండాలని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమైనది. అధిక ఉష్ణోగ్రతల వల్ల డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వంటి సమస్యలు రావచ్చు. అందుకే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. ముఖ్యమైన సూచనలు తగినంత నీరు తాగండి రోజుకు కనీసం 3--4 లీటర్ల నీరు తాగాలి. దాహం లేకపోయినా తాగడం మంచిది. మధ్యాహ్నం వేడి సమయంలో బయటకు వెళ్లకండి. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 4 వరకు బయట తిరగడం తగ్గించండి. లేత రంగు, పలుచటి దుస్తులు ధరించండి కాటన్ దుస్తులు వేసుకోవడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. సూర్యరశ్మి నుంచి రక్షణ బయటకు వెళ్లేటప్పుడు టోపీ, అంబ్రెల్లా లేదా గుడ్డ ఉపయోగించండి తేలికపాటి ఆహారం తీసుకోండి మసాలా, వేయించిన ఆహారం తగ్గించి పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోండి. ఓఆర్ఎస్ లేదా నిమ్మరసం తాగండి శరీరంలో ఉప్పులు, నీరు సమతుల్యం ఉండేందుకు ఇది ఉపయోగపడుతుంది. పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి వీరికి వేడి ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ప్రత్యేక శ్రద్ధ అవసరం అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. వాహనాల్లో పిల్లలు లేదా పెంపుడు జంతువులను వదిలి పెట్టకండిఇది ప్రమాదకరం. గమనించాల్సిన లక్షణాలు (హీట్ స్ట్రోక్) అధిక జ్వరం, తలనొప్పి, తల తిరగడం, వాంతులు,చెమట రాకపోవడం, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి వెళ్లి వైద్య సహాయం తీసుకోండి. ఈ చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఎండల ప్రభావం నుంచి మనం సురక్షితంగా ఉండగలం, మన ఆరోగ్యాన్ని మనమే రక్షించుకోవచ్చు అని చారకొండ మోహన్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు.

## నిరుపేదకు ఉచితంగా కంటి వైద్యం చేయించి ఆర్థికంగా సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి పుల్లారావు



**చిలుకూరు ఏప్రిల్ 19 మీడియా టుడే–:**
చిలుకూరు గ్రామం జై జై నగర్ కాలనీకి చెందిన అతి నిరుపేద అయినటువంటి దారెల్లి వెంకటరత్నం కళ్ళు కానరాక తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే అతనికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి సొంత ఖర్చులతో మందులు ఇప్పించడం జరిగింది అతనికి కంటి చూపు పూర్తిగా మెరుగయ్యే వరకు అతనికి బాధ్యత వహిస్తూ అతనికి భరోసా ఇవ్వడం జరిగింది, ఈ సంగతి తెలిసి పలువురు నాయకులు ప్రజా సంఘాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడెల్లి పుల్లారావును అభినందించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిలుకూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి పుల్లారావు చిలుకూరు మండలం ఎన్ఎస్వి అధ్యక్షులు నూక పనులు మణికంఠ, 13, 14, వార్డు సభ్యులు కందుకూరి స్వప్న, నూక పొంగు సతీష్, పాల్గొనడం జరిగింది

## మహిళ హక్కుల పరిరక్షణకై నిరసన


**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్**



**( మీడియా టుడే గరిడేపల్లి ఏప్రిల్ 19)**
గరిడేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పిలుపుమేరకు దేశ మహిళల గౌరవం హక్కుల పరిరక్షణ కోసం నిరసన కార్యక్రమం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో బిజెపి గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ పాల్గొని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లోక్సభలో ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ నాయకత్వంలో ఉండికూటమి వ్యతిరేకత ఓటు వేసిన నేపథ్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు గౌడ్, పగిడి రాధాకృష్ణ,రావుల ఆంజనేయులు, బుడిగ వెంకన్న, కుక్కదాపు లక్ష్మయ్య, నర్సింగ్ వినయ్ కుమార్,మండల సత్యం మోదాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ కోఆర్డినేషన్ కమిటీని పునర్వ్యవస్థీకరణ

**హైద్రాబాద్, ఏప్రిల్ 19 మీడియా టుడే**



Mobile: 9000333666
Phone: 040-24602484
24603718, 24602383
E-mail: bommaamahesh@gmail.com

TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad-500001.

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

19th April 2026

ORDER

As per the wishes of Ms. Meenakshi Natarajan, In-charge of AICC for Telangana, I hereby re-constitute the Protocol & Coordination Committee of Telangana Pradesh Congress Committee with the following Party Functionaries.

| | | |
|---|---|---|
| 1. | Shri H. Venugopal Rao | Chairman |
| 2. | Shri Kishore Reddy | Vice-chairman |
| 3. | Shri M.A. Faheem | Convenor |
| 4. | Shri N. Bhanu Prakash Reddy | Member |
| 5. | Shri KV Prasad | Member |
| 6. | Shri Suraj Tiwari | Member |
| 7. | Shri Sudini Mahender | Member |
| 8. | Shri Allam Rakesh | Member |

The above order will come into force with immediate effect.

(B. Mahesh Kumar Goud, MLC)
President, Telangana Pradesh
Congress Committee

Copy to all concerned.



తెలంగాణకు ఏఐసీసీ ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారి సూచనల మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రోటోకాల్ కోఆర్డినేషన్ కమిటీని పునర్వ్యవస్థీకరించినట్లు TPCC అధ్యక్షుడు శ్రీ బి. మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ఈ కమిటీకి చైర్మన్‌గా శ్రీ హార్కర వేణుగోపాల్ రావు గారిని నియమించారు. వైస్ చైర్మన్‌గా శ్రీ కిశోర్ రెడ్డి, కన్వీనర్‌గా శ్రీ ఎం.ఏ. ఫహీమ్ నియమితులయ్యారు. అలాగే సభ్యులుగా శ్రీ ఎన్. భాను ప్రకాష్ రెడ్డి, శ్రీ కేవీ ప్రసాద్, శ్రీ సురజ్ తివారి, శ్రీ సుదిని మహేందర్, శ్రీ అల్లం రాకేష్ నియమితులయ్యారు.

## ఇసుక మేటలతో ఇబ్బందులు

**ఫలితంగా నీరు నిల్వలకు దెబ్బ**

**కాకినాడ:** ప్రతి ఏడూ నదిలో డ్రెడ్జింగ్ పనులు జరక్కపోవడంతో ఇసుకమేటలు వేస్తున్నాయి. ఫలితంగా నీరు నిల్వలు ఉండట్లేదు. దీనికి తోడు ఎత్తిపోతల పథకాల నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో ఇవి అక్కరకు రాకుండా పోతున్నాయి. ప్రస్తుతం గోదావరిలో నీటి నిల్వలు అడుగంటడంతో రబీకి నీరు అందట్లేదు. అంగులూరు క్వారీకొండ వరకు వచ్చిన నది అక్కడి నుంచి రెండు పాయలుగా విడిపోయింది. ఎక్కువ భాగం పశ్చిమకు పోగా, మిగిలినది తూర్పు వైపున పారుతోంది. తొర్రిగడ్డ ఎత్తిపోతలు ఆ ప్రదేశంలోనే నిర్మించడంతో నదిలో నీటిమట్టం ఎప్పుడూ 14 మీటర్లకు తగ్గక నిరాటకంగా నీరు అందుతుందని అధికారులు తెలిపారు. ఉన్న పథకాలన్నింటిలో అక్కడే ఎక్కువ లోతు ఉందన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా రబీలో మెట్టకు నీటి విడుదలకు అవకాశమే లేదు. ఒక ఏడాది రబీలో తొర్రిగడ్డ ఎత్తిపోతల ద్వారా మొక్కజొన్న పంటకు నీరివ్వని విషయం తెలిసిందే. ఇప్పుడు మెట్టకు పుష్కర 1,2 పథకాల ద్వారా నీరిచ్చే ప్రసక్తే లేదని యంత్రాంగం పేర్కొంది. కొత్తగా చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే ప్రస్తుతం పోలవరం, పుష్కర పథకాల కాల్వల్లో చుక్క నీరు ఉండకూడదు. ఉన్న నీటినే ఎక్కడికక్కడే తోడివేయాల్సి ఉంటుంది. వర్షాలు ఎక్కువగా ఉండటం, గోదావరికి వరదలు ఉండటంతో ఎత్తిపోతల పథకాల కిందకు నీరు అందుతుంది.

# బయట తిరిగేవారు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నది జాగ్రత్తగా ఉండగలరు

**చారకొండ యశ్వంత్ కుమార్ ఎన్జీవో**



**మీడియా టుడే న్యూస్**
**చిన్నంబావి ఏప్రిల్ 19**
చిన్నంబావి మండల ప్రజలు ఎండలు ఎక్కువగా ఉన్నందున ఏప్రిల్ 19 నుండి మే 31 వరకు, ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ బయటకు (ప్రత్యేకంగా బహిరంగ ప్రదేశాలకు) వెళ్లకూడదు చారకొండ యశ్వంత్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎందుకంటే ఉష్ణోగ్రత 45లీజ నుండి 55లీజ వరకు పెరగవచు కావున తగు జాగ్రత్తలు సూచనలు పాటించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. ఈ సమయంలో భూమి మీద నేరుగా 70% అతినీలలోహిత సూర్య కిరణాలు ప్రసరిస్తాయి. ఎవరికైనా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అకస్మాత్తుగా అస్వస్థత కలిగితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. గాలి సరిగా వచ్చేలా గదుల తలుపులు తెరిచి ఉంచండి. మొబైల్ వినియోగాన్ని తగ్గించండి, అధిక వేడి కారణంగా మొబైల్ పేలే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండండి మరియు ఈ సమాచారాన్ని ఇతరులకు తెలియజేయండి. డాక్టర్ల సలహా మేరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఆహార పదార్థాల చేర్పులు మార్పులు చేసుకోగలరని ఈ సందర్భంగా చారకొండ తెలియజేశారు. పెరుగు, మజ్జిగ, నిమ్మ పండు రసం వంటి చల్లని పానీయాలను ఎక్కువగా తీసుకోండి. చాలా ముఖ్యమైన సమాచారం రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47లీజ నుండి 55లీజ వరకు పెరుగుతాయి. కొన్ని ప్రాంతాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగించే వేడి గాలులు ఉండే అవకాశం ఉంది. కాబట్టి ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించండి. కార్లలో, బైకులపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకొని ఉదయం సాయంత్రం మాత్రమే బయలుదేరే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేస్తున్నాను. వాహనాలలో ఉంచకూడని వస్తువులు గ్యాస్ పదార్థాలు, లైటర్లు, మరియు బ్యాటరీలు వాహనాల్లో తీసుకెళ్లేటప్పుడు తగు జాగ్రత్తగా తీసుకోవాలి. గాలి ప్రసరణ కోసం కారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉంచండి. కారు ఇంధన ట్యాంక్‌ను పూర్తిగా నింపకండిసాయంత్రం సమయంలో మాత్రమే కారులో ఇంధనం నింపండి. మధ్యాహ్నం సమయంలో కారులో ప్రయాణం చేయడం నివారించండి. ప్రయాణ సమయంలో టైర్లలో అధిక గాలి నింపకండి. విష పూరితమైన కీటకాలు, తేళ్లు మరియు పాములు చల్లని ప్రదేశాల కోసం ఇళ్లలోకి రావచ్చు కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చారకొండ యశ్వంత్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. ఎక్కువగా నీరు మరియు ద్రవాలు తాగండి గ్యాస్ సిలిండర్‌ను ఎండలో ఉంచవద్దు, విద్యుత్ మీటర్లపై అధిక లోడ్ వేయవద్దు, అవసరమైన గదుల్లో మాత్రమే ఎయిర్ కండిషనర్ ఉపయోగించండి. ప్రతి 2--3 గంటలకు కనీసం 30 నిమిషాలు విశ్రాంతి తీసుకోండి. బయట ఉష్ణోగ్రత 45--47లీజ ఉన్నప్పుడు, ఇంట్లో ఏసీ ని కాళీ ప్రదేశాల వద్ద ఉంచండి. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా సూర్యకాంతి మీద పడుతుంది కాబట్టి ఈ సమయంలో సూర్యకాంతిని తప్పించుకునే విధంగా ఉండండి. ఎండలు విపరీతంగా ఉన్నందువలన తగు జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లలు, వయోవృద్ధులు, ప్రత్యేక శ్రద్ధలతో ఉండాలని ఈ సందర్భంగా చారకొండ యశ్వంత్ కుమార్ తెలియజేయడం జరిగింది.

# ఉపాధిపై సమన్వయ లోపం !



**హైదరాబాద్ :** గ్రామీణ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు లేకుండానే కేంద్ర,రాష్ట్రాల పాలన సాగుతోంది. గ్రామాలను పరిపుష్టం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగాల కల్పన అన్నది జరగడం లేదు. దీంతో పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి. అయినా దీనిని పట్టించుకోవడం లేదు. వ్యవసాయాధారిత పనులకు కూలీల కొరత ఏర్పడుతోంది. నీరుగారుతున్న ఉపాధిహామీ పథకం ప్రగతి వైపు పరుగెత్తేలా చేస్తేనే.. గ్రామాల్లో అభివృద్ధి సాకారం కానుంది. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో నిధులకు కోత విధించారు. మొత్తంగా దీనిని ఎత్తి వేస్తారన్న ప్రచారం సాగుతోంది. ఉపాధికి నిధులు తగ్గించడంపై అన్నిపార్టీల వారు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధిని మరింత పటిష్టంగా అమలు చేసి గ్రామాల అభివృద్ధి దోహద పడాల్సి ఉంది. దీంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం కాగలదు. గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించడానికి నిధులను ఉపయోగించాల్సి ఉంది. అన్ని గ్రామాలకు కచ్చితంగా బీటీరోడ్లు ఉండేలా రహదారుల వ్యవస్థను నిర్మించాలి. గ్రామాల్లో జరుగుతున్న పనులను అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మికంగా తనిఖీ చేయాలి. పనులు జరుగుతున్నాయా లేదా అన్నది సమీక్షించాలి. నిధులు దుర్వినియోగం కాకాకుండా ప్రతి పైసా సద్వినియోగం అయ్యేలా చూసుకో వాలి. ఇలా చేస్తూ పోతే కొంతకాలానికైనా అభివృద్ధి కళ్లకు కనిపి స్తుందనడంలో సందేహం లేదు. ఓ పక్క గ్రామాల్లో కూలీ దొరక్క అల్లాడుతున్న పేదలకు నిరాశను మిగిలిస్తోంది. కూలీ దొరకడం లేదని కూలీలు అంటున్నారు. కూలీలు దొరక్క అవస్థలు పడుతున్నామని రైతులు అంటున్నారు. గ్రామాల్లో ప్రజలు కూడా ఇదే బాధను వ్యక్తం చేస్తున్నారు. మరి వీరంతా ఏమవుతున్నారు. ఎక్కడ లోపం ఉంది. ఎక్కడ సమన్వయం లోపించింది. అన్నదే అంతుచిక్కని వ్యవహారంగా ఉంది. ప్రధానంగా కేంద్ర,రాష్ట్రాల మధ్య సమన్వయం కుదరడం లేదు. పనుల విషయంలో ప్రణాళికలు లేవు. వేలాది కోట్లు ఉపాధిహామీలో వెచ్చిస్తున్నా బూడిదలో పోసిన పన్నీరులా తయార య్యింది. గ్రామాల్లో పనులు దొరక్క..చేతిలో డబ్బులు లేక.. నిత్యావసర సరకులు కొనలేక ఇబ్బందులు పడుతున్న అనేకమంది పేదలకు పనులు కల్పించి ఆర్థిక భరోసా అందించాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రారంభంలో కొన్ని పనులకే పరిమితమైన ఈ పథకం.. 52రకాల పనులకు ఈ పథకాన్ని వర్తింపజేసింది. గ్రామాల్లో నీటి సంరక్షణ కోసం చేపడుతున్న పనులు, వ్యవసాయ బావుల నిర్మాణం, ఇంకుడుగుంతలు, మట్టికట్టలు, బావుల పూడికతీత, నాడేపు కంపోస్టు, వర్మీకంపోస్టు నిర్మాణాలు, వంట గదులు, పాఠశాలల మరుగుదొడ్లు, శ్మశానవాటికలు తదితర వాటిని చేపట్టాల్సి ఉంది. పనులు చాలా ఉన్నప్పటికీ.. వాటిని చేయించడంలో గ్రామీణ స్థాయిలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తు న్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దశాబ్దంన్నర దాటినా ఇంతకాలం ఉపాధి పనులను చూస్తే బూడిదలో పోసిన పన్నీరుగా మారుతోంది. ఉపాధి హామీని గ్రామాల అభివృద్ధికి ఉపయోగించుకునే వెసలుబాటు ఉండాలి. ఆస్తులను సృష్టించేలా కార్యక్రమాలు ఉండాలి. నిధులను సంపూర్ణంగా వినియోగిం చుకునేలా ఉండాలి. అలాగే ఆయా రాష్ట్రాల సలహాలు తీసుకుని..వారి స్వేచ్ఛమేరకు ఉపాధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. గ్రామాల్లో హరితహారం, వైకుంఠ ధామాలు, చెరువుల పునరుద్ధరణ, గ్రామీణ రోడ్లు, పేదలకు ఇంటి నిర్మాణాలు, కాలువల నిర్మాణాలు,రైతులకు కల్లాల నిర్మాణం ..ఇలా అనేకానేక పనులను గుర్తించాలి. ముందుగా రాష్ట్రాలను సంప్రదించడం ద్వారా ఏయే పనులు చేపట్టవచ్చో కేంద్రం రాష్ట్రాల నుంచి సమాచారం తెప్పించుకోవాలి. సర్పంచ్‌లకు శిక్షణ ఇవ్వడం ద్వారా దీనిని గ్రామాల అభివృద్ధికి మూలకేంద్రం చేయాల్సి ఉంది.. వారంతా ఉపాధి పథకం,నిధులు, వినియోగంపై తెలుసుకుని తమ గ్రామాలను అభివృద్ధి చేసుకునే ప్రణాళికలు సిద్ధం చేయాలి. అప్పుడే గ్రామాల్లో అభివృద్ధి పట్టాలకు ఎక్కుతుంది. నరేగా నిధులతోపాటు రాష్ట్ర బడ్జెట్ నిధులు, ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి నిధులు కూడా ఉపయోగించుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి. నరేగా పథకం కింద కేంద్రం రాష్ట్రానికి ఎంత మొత్తంలో డబ్బులు ఇస్తుందో అంతే మొత్తంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించేలా చేయాలి. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలోనే నరేగా పనులు జరుగాలి. హరితహారం, శ్మశానవాటికల నిర్మాణం, గ్రామీణ రోడ్లు, రైతులకు కల్లాలు,చెరువుల పునరుద్ధరణ వంటివన్నీ నిర్మాణం చేయాలి. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి, రక్షించాలి. గుంతలు తవ్వడానికి, నీళ్లు పోయడానికి, ఇతరత్రా పనులకు ఉపాధి నిధులను పూర్తిగా వినియోగించుకోవాలి. అటవీశాఖ అధికారుల సలహాలు, సాంకేతిక సహకారంతో గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో నర్సరీలు ఏర్పాటు చేయాల్సి ఉంది. మొక్కలు పెట్టడం, వాటిని రక్షించడం లాంటి బాధ్యతలు గ్రామపంచాయతీలు చేపట్టాలన్న సూచనలు సర్పంచ్‌లకు స్ఫూర్తి కావాలి.ఎందరో తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందారు. వారందరికి నిధులకు ఇబ్బంది లేకుండా ఉపాధి జోడింపు కావాలి. ఇకపోతే రహదారులు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. విద్యుత్ లేని గ్రామాలు ఉన్నాయి. అలాంటి గ్రామాల సర్పంచ్‌లు చొరవ తీసుకుని ముందుకు సాగాలి. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. దరిమిలా వీరంతా తమ గ్రామాలకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వీటికోసం వెంటనే ప్రతిపాదనలు తయారుచేసి, పనులు ప్రారంభించేలా కార్యక్రమాలు రూపొందాలి. అప్పుడే గ్రామీణ నిరుపేదలకు కూలీ కల్పించడంతో పాటు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధిహామీ పథకం లక్ష్యం నెరవేరగలదు. ఇంతకాలం సిబ్బంది నిర్లక్ష్యం.. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేమితో ఉపాధి పథకం నీరుగారి పోతోంది.

# పౌరసరఫరాల అక్రమాలపై దృష్టి

**బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలు**




**హైదరాబాద్:** ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో పటిష్టంగా వ్యవహరిస్తున్నారు. బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు ఐదు బృందాలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని ఏర్పాటు చేసింది. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఈ సారి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేశారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. పౌరసరఫరాల సంస్థ బోర్డు సమావేశంలో ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

# వేతనాల్లో లింగ వివక్ష తొలగిపోయేది ఎప్పుడు!



ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో లింగ వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది. కాకపోతే కాస్త ఎక్కువ తక్కువల అంతే! అయితే వివక్షను అంతానికి పాలకులు ఎప్పటికప్పుడు ప్రతిన బూనుతూనే ఉన్నారు. కానీ ఫలితం ఏక్కడ? అన్ని రంగాలలోనూ వివక్ష కొనసాగుతూనే ఉంది. ..అంతే బలంగా. ప్రజల సంగతి పక్కన పెడితే.. మరి ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయ్! అవి చెబుతున్న మాటలకు వాస్తవ పరిస్థితికి పొంతన ఉండటం లేదు. ముఖ్యంగా వేతనాల విషయంలో తీవ్ర వివక్ష ప్రదర్శిస్తున్నారు. సమాన పనికి సమాన వేతనమన్న సూత్రం అపహాస్యానికి గురవుతోంది. వేతనాల్లో లింగ వివక్షతో పాటు సామాజిక వివక్ష కొనసాగుతోంది. ఒకే పనిచేసే ఉన్నత కులస్తులకు, అదే పని చేసే దళిత కులాలకు మధ్య వేతనాల్లో వ్యత్యాసం ఉంటుండగా, అక్కడ కూడా పురుషుల కన్నా స్త్రీలకు తక్కువ వేతనం లభిస్తోంది. తక్కువ ఆదాయం వచ్చే పనుల్లో ఈ వివక్ష చాలా ఎక్కువగా ఉంటోంది. అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సస్టైనబుల్ ఎంఎ÷-లారుమెంట్ విభాగం దేశ వ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సర్వేలో ఈ విషయం నిర్ధారణ అయింది. కులం ఆధారంగా, మతం ఆధారంగా ఈ వివక్ష కొనసాగుతుంది. అధిక జీతాలు పొందే ఉద్యోగాల్లో తప్ప మిగిలిన అన్ని రకాల ఉద్యోగ, ఉపాధి పనుల్లోనూ మహిళలకు పురుషుల కన్నా తక్కువ వేతనాలు అందుతున్నాయి. బాగా చదువుకుని ఉన్నతస్థాయి ఉద్యోగాలకు వెళ్లే మహిళలకు వేతనాల గురించి సంబంధిత యాజమాన్యాలతో బేరమాడే శక్తి ఎక్కువగా ఉందని, అందువల్లే ఉన్నతస్థాయిలో వివక్ష కనిపించడం లేదని ప్రేమ్‌జీ యూనివర్శిటీ చేసిన అధ్యయనాన్ని విశ్లేషించిన జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ న్యూ ఎకనమిక్స్ స్టడీస్‌లోని ఇన్ఫో స్పియర్ టీమ్ పేర్కొంది. ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం అధ్యయన నివేదిక, జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ విశ్లేషణలు 'సామాజిక గుర్తింపు భారతదేశంలో ఇంకా కీలక పాత్ర పోషిస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడంలోనే కాదు. వేతనాల్లోనూ దీని ప్రభావం కనిపిస్తోంది. కొన్ని రకాల పనుల్లో కొన్ని సామాజిక వర్గాలే కనిపిస్తున్నాయి. ఆ పనుల్లో కూడా స్త్రీ, పురుష వివక్ష కనిపిస్తోంది.' అని పేర్కొన్నాయి. స్వయం ఉపాధి రంగంలో అవే పనులు చేసే పురుషుల కన్నా స్త్రీలకు 40 శాతం తక్కువ సంపాదన ఉందని ఈ సర్వేలో తేలింది. క్యాజువల్ వేజ్ ఉద్యోగాల్లో 64 శాతం, సాధారణ వేతన పనుల్లో 76శాతం ఈ వ్యత్యాసం కనిపిస్తోందని ఈ సర్వేలో తేలింది. అంటే రోజువారి వేతనాల ప్రాతిపదిక పొందే ఉపాధి పనుల్లో వివక్ష అధికంగా ఉంది. ప్రతి కులంలోనూ పురుషుల కన్నా మహిళలకు తక్కువ వేతనం లభిస్తోంది. సాధారణ వేతనాల్లో ఇలా...రెగ్యులర్ వేజ్ (సాధారణ వేతనాల) విభాగంలో ఎస్‌సి, ఎస్‌టిలకు నెలకు 13,735 రూపాయలు వేతనం లభిస్తుండగా, ఇతరులకు 18,005 రూపాయలు వేతనం లభిస్తోంది. ఈ విభాగంలో హిందువులకు 17,197 రూపాయలు నెలకు సగటున లభిస్తుండగా, ముస్లింలకు 13,550 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. మొత్తంమీద పురుషులకు 17,910 రూపాయలు సగటు వేతనం లభిస్తుండగా, స్త్రీలకు 13,666 రూపాయలు దక్కుతున్నాయి. స్వయం ఉపాధి రంగంలో ...సొంతంగా ఏదోఒక పనిచేసుకుని పొట్టపోసుకునే వారి సంపాదనలోనూ అంతరాలు ఉన్నాయి. ఒకే రకమైన పనిచేస్తున్నా ఎస్‌సి, ఎస్‌టిలకు 8,271 రూపాయలు నెలకు లభిస్తుండ గా, ఇతరులు 11,539 రూపాయలు సంపాదిస్తున్నారు. హిందువులకు సగటున 10,663 రూపాయలు లభిస్తుండగా, ముస్లింలకు 10,395 రూపాయలు మాత్రమే లభిస్తోంది. ఈ విభాగంలో పురుషులతో పోలిస్తే మహిళల సంపాదన చాలా తక్కువగా ఉంది. పురుషులు సగటున 12,099 రూపాయలు సంపాది స్తుండగా, మహిళలకు కేవలం 4,809 రూపాయలు మాత్రమే దక్కుతున్నట్లు ఈ అధ్యయనం తేల్చింది. చిన్న వ్యాపారులు చేసుకునే మహిళలు అధిక వివక్షకు గురికావాల్సివస్తోంది. వీరికి రుణాలు లభించడం కూడా కష్టమవుతుంది. కుల,మతాలకు అతీతంగా మహిళల పట్ల ఈ వివక్ష కొసాగుతోంది.క్యాజువల్ వేతనాల్లో ...క్యాజువల్ వేతనాల విభాగంలో ఎస్‌సి,ఎస్‌టిలకు రోజుకు సగటున 309 రూపాయల వేతనం లభిస్తుండగా, ఇతరులకు 344 రూపాయలు లభిస్తుంది. మొత్తంమీద పురుషులకు 358 రూపాయలు వేతనం వస్తుండగా. స్త్రీలకు 230 రూపాయలు మాత్రమే లభిస్తున్నాయి. ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ మహిళలు పురుషుల కన్నా కొంత వెనుకబాటుకు గురై ఉన్నారని ఈ అధ్యయనం పేర్కొంది. తరతరాలుగా సమాజంలో పేర్కొన్న భావజాలం దీనికి కారణమని నిర్ధారించింది. మూడవ, నాల్గవ దశకంలో ముస్లింల సంపాదన హిందువుల సంపాదనలో 94 శాతంగా ఉండేదని ప్రస్తుతం అది 74 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. కొన్ని పనుల్లో ముస్లింలు హిందువుల కన్నా ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నప్పటికీ వెనుకబాటుతనం మాత్రం ముస్లింలలోనే అధికంగా ఉందని నివేదిక పేర్కొంది. హిందు, ముస్లిం కార్మికుల మధ్య పెరుగుతున్న ఈ అంతరం ఆందోళన కరంగా ఉందని నివేదిక పేర్కొంది. ప్రభుత్వాలు ఈ వాస్తవాలను గుర్తించి ప్రభుత్వాలు చిత్త శుద్ధితో వ్యవహరించాల్సి వుంది.

# ప్రపంచ దేశాలపై మరోసారి ముడి చమురు భారం




ప్రపంచ మార్కెట్లో మరోసారి ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుత ట్రెండ్ మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ అంచనాలకు భిన్నంగా ఉంది. సౌదీ అరేబియా, రష్యా, ఇతర చమురు ఎగుమతిదేశాలు(ఒపెక్) ఉత్పత్తిని తగ్గించగా అమెరికా పెంచినప్పటికీ జూన్ నెల నుంచి ఇప్పటి వరకు 30శాతం పైగా ధరలు పెరిగాయి. ఇది ఆందోళన కలిగిస్తోంది. నిరుడు బ్యారెల్‌ధర 110 డాలర్ల వరకు వెళ్లింది. ఇక ప్రస్తుతం ప్రామాణిక బ్రెంట్ రకం ధర 90-100 డాలర్ల మధ్య దోబూ చులాడుతోంది. గత వారం 97 డాలర్ల వరకు వెళ్లింది. ఈ ఏడాది చమురుధర వందడాలర్ల మార్క్ వద్ద స్థిరపడుతుందని అంచనా. అదే నిజమైతే అభివృద్ధి చెందుతున్న దేశాలకు కష్టమే అని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. చమురు ధరల తగ్గుదల ఎగుమతి మీద ఆధారపడిన దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్న కారణంగా అవి ఉత్పత్తిని తగ్గించి ధరలను పెంచుకోవాలని చూస్తున్నాయి. అలాగే, అమెరికా తన వ్యూహాత్మక చమురు నిల్వల విధానంలో భాగంగా చమురునిల్వలను పెంచుకుంటోంది. ప్రస్తుతం అమెరికా చమురు నిల్వలు నాలుగు దశాబ్దాల కనిష్టానికి పడిపోయాయి. తిరిగి వాటిని నింపుతున్నప్పటికీ అవి 2021నాటి స్థాయికి మాత్రమే చేరతాయనే అంచనాలు ధరలు పెరగటానికి ఒక కారణం. ఒపెక్ దేశాలు ఉత్పత్తిని తగ్గించటం మరొక కారణమైతే చైనాలో ఆర్థిక వృద్ధి మందగించిందనే ప్రచారం జరుగుతున్నప్పటికీ ..అక్కడే గిరాకీ ఏర్పడనుందనే అంచనాలు కూడా చమురు ధరలు పెరగటానికి దోహదం చేస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా రోజుకు పదమూడు మిలియన్ బ్యారెల్స్ చమురు ఉత్పత్తి చేస్తోంది. వచ్చే ఏడాది సగటున నెల వారీ అదే మాదిరి కొనసాగవచ్చని చెబుతున్నప్పటికీ జెపి మోర్గాన్ సంస్థ విశ్లేషకులు చమురు ధర 2026 నాటికి 150 డాలర్లకు చేరవచ్చని అంచనా వేశారు. వచ్చే ఏడాది 90 నుంచి 110 డాలర్ల మధ్య మారవచ్చు. వీరి అంచనాలను నిజం చేస్తూ.. గత వారం 93.55గా ఉన్న ధర ఉన్నట్టుండి 97 డాలర్ల వరకు వెళ్లింది. దాంతో, ఈ ఏడాది వంద డాలర్లకు మించకపోవచ్చని ఫిబ్రవరిలో వేసిన అంచనాలు తప్పుతున్నాయి. డిమాండ్-సప్లయ్ మధ్య లోటు 2025లో రోజుకు 1.1 మిలియన్ బ్యారెళ్లుగా ఉంది. 2030 నాటికి 7.1మిలియన్ల పీపాలకు పెరగవచ్చని జెపి మోర్గాన్ అంచనా. అందువలన చమురు ధరల్లో స్వల్ప ఎగుడు దిగుళ్లు తప్ప పెరిగేందుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. గత ఏడాదిన్నర కాలంగా ధరలు తగ్గిన కారణంగా తమ లాభాలకు గండిపడుతుందనే ఉద్దేశ్యంతో కడుపు నిండిన అమెరికా చమురు సంస్థలు అసలు ఉత్పత్తినే తగ్గించి వేశాయి. ఇప్పుడు పెరుగుతుండటంతో రిగ్గుల దుమ్ము దులుపుతున్నాయి. రష్యా చమురు ఎగుమతుల నిషేధం కొనసాగుతుందనే ధైర్యం కూడా దీనికి దోహదం చేస్తోంది. కాబట్టి, అసలే అంతంత మాత్రంగా ఉన్న ఆర్థిక వృద్ధి రేటు చమురు ధరలతో మరింత కుదేలు కావటం ఖాయం. ఆచరణలో అది సామాన్యుల మీద భరించలేని భారాన్ని మోపుతుంది. మనదేశంలోని 42 శాతం కుటుంబాలు ఆమేరకు ఇతర ఖర్చులు తగ్గించు కుంటాయని గతేడాది లోకల్ సర్కిల్స్ సర్వే వెల్లడించింది. ఇప్పటికే డాలరు విలువ పెరగటం, భారత్ వంటి దేశాల కరెన్సీల విలువలు పతనం కావటంతో చమురు కొనుగోలు భారమవుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలతో నిమిత్తం లేకుండా పెట్రోలు, డీజిలు మీద భారీ ఎత్తున సెస్‌లను పెంచి గడచిన తొమ్మిది సంవత్సరాలలో దాదాపు 30లక్షల కోట్ల రూపాయల మేరకు జనం మీద భారం మోపిన సంగతి తెలిసిందే. ఇక, ద్రవ్యోల్బణంతో పోలిస్తే నిజ వేతనాలు తగ్గి జనం జేబులకు చిల్లుపడింది. ఈ పరిస్థితిలో చమురు మీద పన్నులు తగ్గిస్తే జనానికి ఉపశమనం. కానీ, మోడీ సర్కార్ ఆ పనిచేస్తుందా?

## తెలంగాణపై తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్లటౌన్, ఏప్రిల్ 19**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ పార్లమెంట్ సభ్యుడు తేజ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దువ్వాడ కృష్ణారావు అన్నారు శుక్రవారం ఏమేరకు పత్రిక విలేకరులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడుతూ గంటలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాట సమయంలో తల్లిని బిడ్డను బతికించాలని వాక్యాలను చేసిన తరాలు బిజెపి పార్లమెంట్ సభ్యులు దయచేసి తెలంగాణ ఏర్పాటు అనేది దేశ విభజన సమయంలో పాకిస్తా ఏర్పాటు చేసినట్లుగా చేశారని మనం తెలంగాణ రాష్ట్రం పట్ల బిజెపి ఆ పార్టీ నాయకులకు మాకు అభిప్రాయం సూచి స్తుంది అన్నారు రాష్ట్రంలో బిజెపి మంది ఎంపీలు ఎమ్మెల్యేలు కూడా మోహన వహించడం దీనికి సమర్థిస్తున్నట్లుగా ఉందని ముఖ్యంగా నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ని ఎందుకు ఖండించడం లేదని కృష్ణారావు ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పాకిస్తాన్ పోల్చడం అంటే తెలంగాణ రాష్ట్ర యావత్ ప్రజానీకాన్ని అవమానించడమేనని కృష్ణారావు అన్నారు పార్లమెంటు రికార్డు నుంచి ఈ వ్యాఖ్యలను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా భారతీయ జనతా పార్టీకి చెందిన ఎంపీలు ఎమ్మెల్యేలు ఈ వాక్యాన్ని ఖండించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల తమకు ఉన్న చిత్తశుద్ధిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు

## టీఎస్ జె యు ఆధ్వర్యంలో జాతీయస్థాయి మహాసభల పోస్టర్ ను ఆర్, డి ఓ ఆవిష్కరణ



**జగిత్యాల ఏప్రిల్ 19**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ఆర్డీఓ కార్యాల యంలో నేషనల్ యూనియన్ జర్నలిస్ట్ ఇండియా (ఎన్ యు జే ఐ )అనుబందంగా ఉన్న తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ ఎస్ జే యూ )ఆధ్వర్యంలో జాతీయ స్థాయి మహాసభలు ఏప్రిల్ 23,24 తేదీన హైదరాబాద్ వేదికగా జరుగుతున్న సందర్భంగా మెట్ పల్లి ఆర్డీఓ నర్సింహా రావు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి జర్నలిస్టు హాజరై హైదరాబాద్ వేదికగా మహాసభలు నిర్వహిస్తున్న తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ గట్ల శ్రీనివాస్, సభ్యులు గుండవేని రమేష్,గట్ల సునీల్,సజ్జనపు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం !

ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. కఠిన చర్యలకు ఉపక్రమించడం లేదు. గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్నా కారణాలను గుర్తించి నివారణ చర్యలను పట్టించుకోవడం లేదు. ఇంతకన్నా దారుణం మరోటి కాదు. సుప్రం మొట్టికాయలు వేస్తున్నా పట్టింపు లేకుండా పోయింది. పాలకుల నిర్లక్ష్యానికి ఇంతకన్నా నిదర్శనం లేదు. మనది వ్యవసాయిక దేశం..వ్యవసాయమే మన ప్రధాన వనరు. మనకున్న భూమి, నీటి వసతులు ఎంతో విలువైనవి, సారవంతమైన నేలలు, సహజ జలవనరులు మనసొంతం. భారతదేశం అనాదినుంచి వ్యవసా యన్ని ఆధారంగా చేసుకుని ముందుకు సాగుతోంది. వ్యయసాయాన్ని నమ్ముకున్న మనం.. వ్యవ సాయాధారిత రంగాలనే ఎంచుకోవాలి. మానవులను కబళించే..ఆరోగ్యాన్ని హరించే పరిశ్రమల జోలిక వెళ్లకుండా ప్రజలు చైతన్యం కావాలి. పరిశ్రమలను కొనితెచ్చుకుని అనారోగ్యం తో జీవించడం అసవరమా అని ఆలోచించాలి. విషతుల్య పరిశ్రమలకు వ్యతిరేకంగా పోరాడాలి.అవసరమైతే వాటిని మూసివేయించాలి. కేవలం వ్యవసాయంతో పాటు,అనుబంధ రంగాలకు మాత్రమే ప్రోత్సాహం ఇచ్చుకునేలా చూడాలి. లేకుంటే మన వనరులు కలుషితం కాగలవు. ఇప్పటికే మన నదులు కలుషితం అవుతున్నాయి. దేశంలో కాలుష్యం పెరగకుండా, కాలుష్యం కాకుండా చర్యలు తీసుకుంటే తప్ప మనుగడ సాధ్యం కాదు. అయితే మధ్యలో వచ్చిన పాలకులు కక్కుర్తిపడిన ఖర్మానికి ప్రజలు కష్టాలు, నష్టాలు అనుభవించాల్సి వస్తోంది. దేశ జనాభా పెరుగుతున్నా మనకు సరైన పౌష్టికాహారం నేటికీ అదండం లేదు. ఈ క్రమంలో మనమంతా చైతన్య వంతులం అయ్యి మన సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడు కోవాల్సి ఉంది. కొండలుగుట్టలను కాపాడుకోవాలి. అడవుల ను రక్షించుకోవాలి. అడవులను, కొండలను నరకడం కూడా పర్యావరణ విధ్వంసం కిందకే వస్తుంది. కాకినాడ తీరంలో మడ అడవులను నరకడంతో ఎన్నో దుష్ఫలితాలు ఎదుర్కొంటున్నాం. మట్టి కలుషితం అయినా, నీరు కలిషితం అయినా మన జీవన మనుగడ ప్రశ్నార్థకం కాగలదు. అయితే ప్రభుత్వాలు ఇబ్బడిముబ్బడి గా కాలుష్యం వెదజల్లే పరిశ్రమలకు అనుమ తులు ఇవ్వడం వల్ల మన నీను, భూమి కలుషితం అవుతోంది. పర్యావరణ కాలుష్యం ఎక్కువై ప్రపంచ మానవాళి పలు అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకొవటమే కాకుండా మార్కెట్లో మానవ వనరుల కొరతకు దారి తీస్తుంది. పారిశ్రామిక వ్యర్థాలను ఇబ్బడి ముబ్బడిగా పడేయడం వల్ల సిరులు పండే నేల,జీవాధారమైన నీరు కాలుష్యమౌతుంది. వాహనాలు, పరిశ్రమలు వదిలే పొగగాలి కాలుష్యాన్ని తద్వారా ఉత్పన్నమయ్యే వేడి సమీప ప్రాంతాల జలాశయాల ఉష్ణోగ్రతను పెంచడం ద్వారా ఉష్ణ కాలుష్యాన్నీ పెంచుతోంది.



# 'మైసా' కోసం కసరత్తులు

'పుష్ప' ఫ్రాంఛైజీ, 'యానిమల్' 'ఛావా' చిత్రాలతో జాతీయ స్థాయిలో పేరుప్రఖ్యాతుల్ని సంపాదించుకుంది అగ్ర నాయిక రష్మిక మందన్న. తాజాగా ఆమె 'మైసా' చిత్రంతో కెరీర్‌లోనే ఓ ఛాలెంజింగ్ రోల్‌ని పోషిస్తున్నది. ఈ యాక్షన్ థ్రిల్లర్‌కు రవీంద్ర పుల్లె దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో గిరిజన తెగకు చెందిన గోండ్ మహిళగా కనిపించనుంది రష్మిక మందన్న. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచాయి. ఈ సినిమాలోని యాక్షన్ ఘట్టాల కోసం రష్మిక మందన్న ప్రతిరోజూ 8 గంటల కఠోర శిక్షణ తీసుకుంటున్నది. అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ ఆండిలాంగ్ పర్యవేక్షణలో బ్యాంకాక్‌లో ఈ ట్రెయినింగ్ జరుగుతున్నది. 'మైసా' కథ విన్న తర్వాత పాత్ర కోసం తాను శారీరకంగా, మానసికంగా మరింత దృఢంగా కనిపించాలని రష్మిక నిర్ణయించుకుందని, యాక్షన్ ఘట్టాలన్నీ సహజంగా కనిపించాలనే లక్ష్యంతో బ్యాంకాక్‌లో స్టంట్స్, కంబాట్ ట్రెయినింగ్ తీసుకుంటున్నదని మేకర్స్ తెలిపారు. శనివారం ఇందుకు సంబంధించిన పోస్టర్స్‌ను విడుదల చేశారు. త్వరలో కేరళలో 16రోజుల పాటు జరిగే కీలక యాక్షన్ షెడ్యూల్ కోసం రష్మిక మందన్న ఈ శిక్షణ తీసుకుంటున్నది. ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, నిర్మాతలు: అన్‌ఫార్ములా ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: రవీంద్ర పుల్లె.

# కొత్త ప్రతిభకు ప్రోత్సాహం



'ఇండస్ట్రీ నుంచి 'తిమ్మరాజుపల్లి టీవీ'కి మంచి స్పందన వస్తున్నది. జనాల్లో కూడా టాక్ పాజిటివ్‌గా ఉన్నది. సినిమా రిలీజైన ఒక్కరోజులోనే ఇందులో నటించిన ఐదారుగురు కొత్తవాళ్లకు ఆఫర్లు వచ్చాయి. ఇవన్నీ నిర్మాతగా నాకు ఆనందాన్నిస్తున్న అంశాలు. కథ వినగానే ఈ సినిమా జనానికి నచ్చుతుందనిపించింది. అనుకున్నట్టే నచ్చింది. కొత్తవారితో నేను చేసిన ఈ హానెస్ట్ అటెంప్ట్ మంచి విజయాన్ని అందుకున్నందుకు నిజంగా సంతృప్తిగా ఉంది' అని కిరణ్ అబ్బవరం అన్నారు. కొత్త ప్రతిభను పరిచయం చేయాలనే దృక్పథంతో తన కేఏ ప్రొడక్షన్స్ పతాకంపై సుమైనా స్టూడియోస్‌తో కలిసి కిరణ్ అబ్బవరం నిర్మించిన పీరియడ్ డ్రామా 'తిమ్మరాజుపల్లి టీవీ'. సాయితేజ్, వేద జలంధర్ జంటగా నటించారు. వి.మునిరాజు దర్శకుడు. ఇటీవలే సినిమా విడుదలైన ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన థ్యాంక్స్ మీట్‌లో కిరణ్ అబ్బవరం మాట్లాడారు. అన్ని వయసులవారినీ అలరిస్తున్న సినిమా 'తిమ్మరాజుపల్లి టీవీ' అని దర్శకుడు వి.మునిరాజు అన్నారు. ఇంకా చిత్రబృందమంతా మాట్లాడారు.

## ఓరుగల్లు నుంచి స్వరప్రయాణం

సుమంత్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న గ్రామీణ ప్రేమకథ 'గోదారి గట్టుపైన' చిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయమవుతున్నారు నాగవంశీ. సుభాష్‌చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా మే 8న విడుదలకానుంది. ఈ సినిమా గీతాలకు మంచి స్పందన లభిస్తున్నది. ఈ సందర్భంగా శనివారం చిత్ర సంగీత దర్శకుడు నాగవంశీ విలేకరులతో ముచ్చటించారు. 'మా స్వస్థలం హన్మకొండ. నాన్న సంగీతకారుడు. ఫ్లూట్, కీబోర్డ్ ప్లే చేస్తారు. మాకు సొంతంగా ఓ స్టూడియో కూడా ఉంది. నాన్న దగ్గరే కీ బోర్డ్ నేర్చుకున్నాను. షార్ట్‌ఫిల్మ్స్‌కి మ్యూజిక్ చేస్తున్నప్పుడు దర్శకుడు సుభాష్‌చంద్రతో పరిచయం ఏర్పడింది. అలా 'గోదారి గట్టుపైన' సినిమాకు అవకాశం దక్కింది' అన్నారు. కథానుగుణంగా సంగీత ప్రాధాన్యం ఉన్న చిత్రమిదని, ఓ రెట్రోసాంగ్‌ను సీనియర్ సింగర్స్ చిత్ర, యస్‌పీ చరణ్ ఆలపించారని, తాను కంపోజ్ చేసిన ట్యూన్‌ను వారు ప్రశంసించారని నాగవంశీ చెప్పారు.

# అడక్కుండానే.. అనుకోని వరం!

ఉప్పెనతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన క్యూట్ గర్ల్ కృతి శెట్టి...వరుస సినిమాలు చేస్తున్నా విజయాలు మాత్రం ఆమెను వరించడంలేదు. శ్యాం సింగరాయ్, బంగార్రాజు లాంటి హిట్లు పడ్డప్పటికీ ఆ తరువాత చెప్పుకోదగ్గ సినిమాలేవీ ఆడలేదు. అయినా కూడా వరుస ఆఫర్లు అందుకుంటున్నది. తాజాగా 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'తో తమిళ యాక్టర్ ప్రదీప్ రంగనాథన్‌తో జతకట్టి థియేటర్లలో సందడి చేస్తున్నది కృతి. ఈ సందర్భంగా బేబమ్మ పంచుకున్న కార్‌వాన్ కబుర్లు..కర్ణాటకలోని మంగళూరు మా స్వస్థలం. కానీ, పెరిగిందంతా ముంబయిలోనే. మా నాన్న వ్యాపారవేత్త, అమ్మ ఫ్యాషన్ డిజైనర్. అమ్మ చేసే పనివల్లే నాకు మాడలింగ్‌పై ఆసక్తి కలిగింది. చిన్నతనంలోనే పలు బ్రాండ్ యాడ్స్‌లో నటించాను.

ఆ తరువాత చైల్డ్ ఆర్టిస్ట్‌గా హిందీ చిత్రం సూపర్ 30లో చిన్నపాత్రలో నటించాను. కొన్నాళ్లకు 'ఉప్పెన' సినిమాతో నా సినీ ప్రయాణం మొదలైంది. టాలీవుడ్‌లో అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో వచ్చిన సినిమాలన్నీ ఇప్పటివరకు బ్లాక్ బాస్టర్సే. అన్ని సినిమాల్లో కావాల్సినంత కామెడీ దొరుకుతుంది. ఆయన సినిమాల్లో నటించాలనే కోరిక చాలా రోజుల నుంచి ఉంది. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన ఆయన అడక్కుండానే నాకు వరం ఇచ్చేశారు. ఆయన చేస్తున్న ప్రస్తుత సినిమాలో అవకాశం ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. నేను ఇప్పటికీ ఆత్మలు ఉన్నాయని నమ్ముతాను. మాది తుళు. మేము మా పూర్వికులను దేవతలుగా పూజిస్తాం. వాళ్లు మమ్మల్ని ఎప్పుడూ కాపాడుతారని విశ్వసిస్తాం. కార్తీ వా వాతియర్ (అన్నగారు వస్తారు) షూటింగ్ ప్రారంభానికి ముందురోజు రాత్రి మా అమ్మతో కలిసి ఓ హోటల్ గదిలో ఉన్నాను. అప్పుడు అక్కడే ఓ ఆత్మను చూశాను. మేం లైట్ వేయగానే పెద్ద సౌండ్ వచ్చింది. ఆ తర్వాత ఆత్మ కనిపించలేదు. ఒకసారి ఓ కమర్షియల్ యాడ్ ఆడిషన్ కోసం స్టూడియోకు వెళ్లాను. అది పూర్తయ్యాక, తీసుకెళ్లడానికి నాన్న వస్తానన్నారని ఎదురుచూస్తున్నాను. ఇంతలో తనకు ఆలస్యమవుతుందని నాన్న ఫోన్ చేసి చెప్పారు. ఆ గ్యాప్‌లో పక్కనే ఉన్న స్టూడియోలోకి సరదాగా వెళ్లాను. అక్కడ ఒక సినిమా కోసం ఆడిషన్లు జరుగుతున్నాయి. నన్ను చూసిన యూనిట్ సభ్యులు 'సినిమాల్లో నటించే ఆసక్తి ఉందా?' అని అడిగేశారు. నాకేం చెప్పాలో తోచలేదు. 'ఆలోచించి చెబుతాన'ని మా అమ్మ ఫోన్ నెంబర్ ఇచ్చి ఇంటికొచ్చాను. వెంటనే మా అమ్మకు ఫోన్ చేసి ఉప్పెన సినిమా గురించి చెప్పారట. ఆమె సమ్మతించడంతో నేనూ ఓకే చెప్పేశా. లవ్ ఇన్సురెన్స్ కంపెనీలో నా పాత్ర మిమ్మల్ని మీరు చూసుకున్నట్లే ఉంటుంది. ఒక్క లైక్ ఒక షేర్ అంటూ సెల్‌ఫోన్ పిచ్చితో పెరిగిన అమ్మాయిగా ధీమా పాత్రలో నటించాను. ఈ జెనరేషన్‌కు ఇట్టే కనెక్ట్ అవుతుంది. ప్రదీప్ రంగనాథన్ కసి ఉన్న యాక్టర్. కొత్తగా ఆలోచిస్తుంటాడు. షూటింగ్ అయిపోయాక కూడా రేపటి షెడ్యూల్ ముందే ప్లానింగ్ చేసుకుంటాడు. ఆయనతో కలిసి నటించడం వల్ల చాలా నేర్చుకున్నాను.సోషల్ మీడియాలో ఏఐ సృష్టిస్తున్న అలజడి అంతా ఇంతా కాదు. ఇటీవల ఒక వ్యక్తితో నేను సన్నిహితంగా ఉన్నట్లు ఫేక్ ఫొటో ఒకటి వైరలైంది. అది చూసి మా అమ్మ ఆందోళనకు గురైంది. సెలెబ్రిటీలకే ఇలాంటి పరిస్థితి ఉంటే, సామాన్య మహిళల భద్రత గురించి ఆలోచిస్తేనే భయంగా ఉంది.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103